CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 29 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ గురువారం 11 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 29 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD THU 11 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...
## సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

- తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు
- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ. 1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు.ప్రొడక్ట్ ఆధారిత,

వివరాలు 2లో..


## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్



- తెలంగాణను కొల్లగొడుతున్న చోర్ రేవంత్ రెడ్డి అంటూ హరీశ్ మండిపాటు
- ప్రభుత్వం విడుదల చేసిన డాక్యుమెంట్ లో విజన్ లేదని విమర్శ
- పెట్టుబడులు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయిందని, కోట్ల రూపాయల

వివరాలు 2లో..



## ఆ హామీని పూర్తిగా విస్మరించారు

### సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని ఆరోపణ
- యువత ఆకాంక్షలకు ఓయూ గడ్డపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో..

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య
## 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా



పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల

వివరాలు 2లో..

## సికింద్రాబాద్ లో మైనర్ బాలికపై
## సామూహిక అత్యాచారం

- సికింద్రాబాద్ లాడ్జిలో 13 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం
- నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు గుర్తింపు
- సంగారెడ్డిలో అదృశ్యమైన బాలికను మాయమాటలతో లాడ్జికి తరలింపు



హైదరాబాద్ పెన్ పవర్:సికింద్రాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. 13 ఏళ్ల బాలికపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఓ లాడ్జిలో బాలికతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు 19 ఏళ్ల యువకులు కాగా, మరో ఇద్దరు 17 ఏళ్ల మైనర్లు ఉన్నట్లు గుర్తించారు.పోలీసులు

వివరాలు 2లో..

## మీరు నాకు చెప్పొద్దు..
## నా అనుభవం 30 ఏళ్లు!

### రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



పెన్ పవర్ డెస్క్: లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా

వివరాలు 2లో..



## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హత్యలు ప్రారంభమయ్యాయన్న జగదీశ్ రెడ్డి
- సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి పరామర్శ
- మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్కృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో

వివరాలు 2లో..

### తెలంగాణలో సల్మాన్ ఖాన్ ఫిల్మ్ స్టూడియో...
## రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

- తెలంగాణ రైజింగ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ వెంచర్స్
- మెగా టౌన్ షిప్ నిర్మాణానికి ప్రభుత్వంతో ఒప్పందం
- మౌలిక వసతుల కల్పనలో సహకరించేందుకు ప్రభుత్వం అంగీకారం



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఫిల్మ్ స్టూడియో ఏర్పాటు చేయనున్నారు. రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో ఫిల్మ్ స్టూడియోతో పాటు మెగా టౌన్ షిప్ నిర్మించనున్నారు. ఈ మేరకు సల్మాన్ ఖాన్ కు చెందిన

వివరాలు 2లో..

## యునెస్కో వారసత్వ పండుగగా 'దీపావళి'..




- యునెస్కో వారసత్వ జాబితాలో దీపావళికి చోటు
- భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు పులకించిపోతున్నారన్న ప్రధాని
- భారత సంస్కృతికి అపూర్వమైన గుర్తింపు లభిస్తోందన్న కేంద్ర మంత్రి షెకావత్
- ఈ జాబితాలో చేరిన 16వ భారతీయ సాంస్కృతిక అంశంగా దీపావళి

వివరాలు 2లో..

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు..
## ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు
- 'మీ డబ్బు మీ హక్కు' పేరుతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం
- రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మీ డబ్బును సులభంగా తెలుసుకునే అవకాశం
- క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమన్న ప్రధాని




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

### తెలంగాణలో తొలి విడత పంచాయతీ
## ఎన్నికలకు సర్వం సిద్ధం



- తెలంగాణలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- గురువారం 189 మండలాల్లో 3,800 గ్రామ పంచాయతీలకు పోలింగ్
- పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం
- భద్రత కోసం 50 వేల మందికి పైగా పోలీసుల మోహరింపు
- మూడు వేలకు పైగా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో (డిసెంబరు 11) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు.మొదటి విడతలో భాగంగా 189 మండలాల పరిధిలోని 3,800 గ్రామ పంచాయతీలు,

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## కేంద్రం నుంచి గట్టిగా లాగేస్తున్న చంద్రబాబు.. ఇదే సీఎం స్పెషల్!

కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన నిధులలో సగభాగం కేంద్రం నుంచి తీసుకువస్తూ సీఎం చంద్రబాబు సమర్థంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సొంతంగా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెచ్చించలేని పరిస్థితుల్లో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసి గరిష్టంగా లబ్ధి పొందుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని, కానీ సీఎం చంద్రబాబు తన అనుభవంతో పలు కేంద్ర పథకాలను రాష్ట్రంలో విరివిగా అమలు చేసి అభివృద్ధితోపాటు నిధుల కొరతను అధిగమిస్తున్నారని అంటున్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోలేకపోయిందని విమర్శలు ఎదుర్కొంది. అదే సమయంలో కేంద్ర నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపించాయి. దీంతో పలు కేంద్ర పథకాలకు నిధుల విడుదలను కేంద్రం నిలిపేసింది. ప్రధానంగా పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఇతర అకౌంట్లకు మళ్లించడాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కేంద్రమే నేరుగా పంచాయతీల అకౌంట్లకు నిధులు జమ చేయడం ప్రారంభించిందని గుర్తు చేస్తున్నారు.

ఇలా పంచాయతీలే కాకుండా దాదాపు 130కి పైగా కేంద్ర పథకాలను వాడుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్ది కేంద్రం నుంచి భారీగా నిధులు తెచ్చుకోవాలని ఆయన అధికారులను పదేపదే అప్రమత్తం చేస్తున్నారు. ఫలితంగా ఇటీవల పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు వచ్చాయని అంటున్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు కేంద్రం సూచనలు చేసింది. గత ప్రభుత్వంలో ఈ శిక్షణను పట్టించుకోకపోవడంతో స్థానిక సంస్థలకు కేంద్రం నిధుల విడుదలను ఆపేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను అప్రమత్తం చేయడంతో వెంటనే శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టారు.

ఇలా 18 నెలల్లోనే 1.36 లక్షల మందికి శిక్షణ ఇవ్వడంతో రాష్ట్రం 24వ స్థానం నుంచి తొలిస్థానానికి ఎగబాకింది. దీంతో కేంద్రం నుంచి రాష్ట్రం వాటా నిధుల విడుదలకు మార్గం సుగమమైందని అంటున్నారు. అదేవిధంగా పూర్వోదయ పథకాన్ని కూడా గత ప్రభుత్వం వాడుకోలేకపోయిందని అంటున్నారు. ప్రస్తుతం ఈ పథకంపై ఫోకస్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కేంద్రం నుంచి రూ.40 వేల కోట్ల నిధులు సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ నిధులతో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే సూచించారు.పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం సూచించారు. ఈ డబ్బు అంతా కేంద్రమే ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ లబ్ది జరుగుతుందని అంటున్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలను సమర్థంగా వాడుకోలేకపోవడంతో అభివృద్ధిని విస్మరించిందనే అపవాదును మూటగట్టుకుందని విశ్లేషిస్తున్నారు. జల జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ ఇలా చాలా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి కేంద్రం నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారని అంటున్నారు.

## రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి

- మొదటి పేజి తరువాయి

మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్కృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు.

హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ

ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

# స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

- మొదటి పేజి తరువాయి

వినూత్నమైన స్టార్టప్ లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

## ఆ హామీని పూర్తిగా విస్మరించారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ విషయంలో యువతను మోసం చేసిందని ఆమె ఆరోపించారు."జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ హామీని పూర్తిగా విస్మరించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాట ఏమైంది?" అని కవిత నిలదీశారు. ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 'రైజింగ్ తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "పోరాటాల పురిటిగడ్డ అయిన ఓయూలో అడుగుపెడుతున్న మీరు, మీ వంచనతో ఆందోళనలో ఉన్న నిరుద్యోగ బిడ్డలకు ఏం సమాధానం చెబుతారు?" అని ఆమె ప్రశ్నించారు."ఉత్తుత్తి మాటలు, జాబ్‌లెస్ క్యాలెండర్లకు కాలం చెల్లింది. రైజింగ్ పేరుతో అబద్ధాలు చెప్పడం కాదు, యువత ఆకాంక్షలపై ఓయూ గడ్డ మీదనే స్పష్టత ఇవ్వాలి" అని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు యువత పక్షాన పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.

## యునెస్కో వారసత్వ పండుగగా 'దీపావళి'..

భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. యునెస్కో తన 'మానవ సంస్కృతికి చెందిన వారసత్వ జాబితా' (%×ఖ్ఝుఅస్త్రఅఎశ్రీవ జబశ్రీబత్ఝుశ్రీ ఎవతీఖ్ఝుస్త్రవ శీట ఎబఝుఅఱ్ఎ%)లో దీపావళిని చేర్చినట్లు బుధవారం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందిస్తూ.. "భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ వార్తతో పులకించిపోతున్నారు. దీపావళి మన సంస్కృతి, విలువలతో పెనవేసుకుపోయింది. ఇది మన నాగరికతకు ఆత్మ లాంటిది. ఈ గుర్తింపుతో దీపావళి ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుంది. శ్రీరాముడి ఆదర్శాలు మనందరినీ ఎల్లప్పుడూ నడిపించాలి" అని పేర్కొన్నారు.

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా స్పందిస్తూ, ఇది భారత్‌కు చారిత్రక దినమని అభివర్ణించారు. ప్రధాని మోదీ హయాంలో భారత సాంస్కృతిక వారసత్వానికి అపూర్వమైన అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు.మొట్టమొదటిసారిగా

భారత్ ఆతిథ్యమిస్తున్న యునెస్కో 20వ అంతర్ ప్రభుత్వ కమిటీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 13 వరకు ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే దాదాపు 80 దేశాలు సమర్పించిన 67 ప్రతిపాదనలను పరిశీలించి, దీపావళికి ఈ గుర్తింపునిస్తున్నట్లు యునెస్కో ప్రకటించింది. ఇప్పటివరకు ఈ జాబితాలో కుంభమేళా, దుర్గాపూజ, గుజరాత్ గర్బా, యోగా సహా 15 భారతీయ అంశాలు ఉండగా, తాజాగా దీపావళి చేరికతో ఈ సంఖ్య 16కి పెరిగింది.

## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్

- మొదటి పేజి తరువాయి

ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్‌లో ఎలాంటి విజన్ గానీ, దాన్ని చేరుకునే మిషన్ గానీ లేవని, అది 'విజన్‌లెస్' డాక్యుమెంట్ అని ఎద్దేవా చేశారు."క్యూర్, ప్యూర్, రేర్ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్" అంటూ హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) వెనుక చీకటి ఒప్పందాలు జరిగాయని ఆయన ఆరోపించారు. అంకెల గారడీ తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏవీ జరగడం లేదని విమర్శించారు.

గడిచిన రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు, సమ్మిట్‌ల ద్వారా రాష్ట్రానికి ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? వాటిలో ఎన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాయి? ఎంతమంది యువతకు ఉద్యోగాలు లభించాయి?

అనే వివరాలతో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇదే గ్లోబల్ సమ్మిట్ వేదికగా బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రశంసించారని హరీశ్ రావు గుర్తుచేశారు. వారి ప్రశంసలే ప్రస్తుత ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో సల్మాన్ ఖాన్ ఫిల్మ్ స్టూడియో... రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

సల్మాన్ ఖాన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ కేవీ) తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2025 లో ఈ ఒప్పందం కుదిరినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

**అత్యాధునిక వసతులు..**

నివాస, వాణిజ్య, వినోద, క్రీడా సౌకర్యాలను ఒకేచోట అందించేలా సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఈ టౌన్ షిప్ ను నిర్మించనున్నట్లు సమాచారం. ఇందులో గోల్ఫ్ కోర్స్, రేస్ కోర్స్, షూటింగ్ రేంజ్ వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో ఈ ప్రాజెక్ట్‌లో ముఖ్య భాగం కానుంది.

**స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి**

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ పెట్టుబడి రాష్ట్ర సృజనాత్మక రంగానికి ఒక గొప్ప మైలురాయి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ కల్పనతో పాటు తెలంగాణను ఫిల్మ్ మేకింగ్, వినోదం, లగ్జరీ పర్యాటకానికి అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాలలో ఒకటిగా నిలపనుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తరఫున అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని సల్మాన్ ఖాన్ వెంచర్స్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

37,440 వార్డులకు పోలింగ్ జరగనుంది. మొత్తం 56 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై, ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతారు. ఈ ఎన్నికల్లో 395 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ పదవుల కోసం 12,960 మంది, వార్డు సభ్యుల కోసం 65,455 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 50 వేల మందికి పైగా పోలీసులను మోహరించినట్లు డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. 3,000కు పైగా గ్రామ పంచాయతీలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించనున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కూడా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు రూ.8.20 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కోడ్ ఉల్లంఘనలపై 229 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. సరిహద్దుల్లో 54 చెక్‌పోస్టులు, రాష్ట్రవ్యాప్తంగా 537 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. పోలింగ్ జరిగే మండలాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మొత్తం మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఈ ఎన్నికలు జరగనున్నాయి.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

- మొదటి పేజి తరువాయి

సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు.నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది.అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతంలో ఇలాంటి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు తెలపడం సాధారణమే అయినా, ఈసారి భేటీ సుదీర్ఘంగా జరగడమే చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్‌లో సీఐసీతో సహా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. కమిషన్‌లో దాదాపు 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- మొదటి పేజి తరువాయి

తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%వా×=%)పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- మొదటి పేజి తరువాయి

'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది.బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు. దేశంలోని బ్యాంకుల్లో రూ. 78 వేల కోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ. 9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు.

గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ప్రజలకు వారి ప్రాంతీయ భాషల్లోనే అవగాహన కల్పిస్తున్నామని, సందేహాలను నివృత్తి చేస్తున్నామని

చెప్పారు.పాత బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో తమకు తెలియని డబ్బులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ప్రజలకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన 'ఉద్గమ్' పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

## సికింద్రాబాద్ లో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం

- మొదటి పేజి తరువాయి

తెలిపిన వివరాల ప్రకారం, సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బాలిక ఈ నెల 4వ తేదీన అదృశ్యమైంది. దీంతో ఆందోళనకు గురైన బాలిక తల్లి, తమ కుమార్తె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, బాలిక సెల్‌ఫోన్ సిగ్నల్స్‌పై దృష్టి సారించారు. సిగ్నల్స్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్‌లోని ఓ లాడ్జిలో ఉన్నట్లు గుర్తించి, వెంటనే అక్కడికి చేరుకుని నిందితులను అరెస్ట్ చేశారు.

ఈ నెల 8న సికింద్రాబాద్ బస్ స్టేషన్ వద్ద ఒంటరిగా ఉన్న బాలికను గమనించిన నిందితులు, ఆమెకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# విద్యార్థులకు నాణ్యతతో భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు**



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ డిసెంబర్ 10**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచితంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యతతో భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. బుధవారం చీమకుర్తి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్ తో కలసి ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగా వుందని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.డి.సి విజయజ్యోతి, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, స్థానికి రెవెన్యూ , విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర విద్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 10**

చీమకుర్తి లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర విద్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ తో కలసి ఆకస్మిక తనిఖీ చేసి, విద్యాలయంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కొంత సేపు ముచ్చటిస్తూ, సిలబస్ ఎంతవరకు అయింది, ఉపాధ్యాయులు బోధన సక్రమంగా చెపుతున్నారా, స్టడీ మెటీరియల్ ఇచ్చారా, వందరోజుల ప్రాక్టీస్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్ ఇచ్చారని, సిలబస్ పూర్తీ అయిందని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలపడం జరిగింది. బోధనా సిబ్బంది విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసి, ఉతీర్ణతా శాతం పెంచేలా చూడాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, టాయిలెట్లు పూర్తి పరిశుభ్రతతో ఉండాలన్నారు. అనంతరం విద్యాలయంలో టాయిలెట్లను పరిశీలించారు. మరమ్మత్తులకు గురైన టాయిలెట్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డిటిడబ్ల్యూఓ వరలక్ష్మి, స్థానిక రెవెన్యూ, విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలి

**వ్యవసాయాధికారి పి మధుబాబు**




**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 10**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం మరియు డిటిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంనకు మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు పాల్గొని మాట్లాడుతూ వరి పంటను నూర్పిడి చేసిన రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువకు దళారులకు అమ్ముకోవద్దని సమీపంలోని రైతుసేవా కేంద్రాలను సంప్రదించి మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు ప్రస్తుతం కంది పంటలో పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు యన్. రమేష్ మరియు వి. శ్రీకాంత్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి

## ప్రకృతి వ్యవసాయం, పురుగుమందుల వాడకం పై అవగాహన కల్పించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులు.

## కొమరోలు మండల సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య.

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 10**

రైతులకు ప్రకృతి వ్యవసాయం, పురుగుమందుల వాడకం పై సరైన అవగాహన కల్పించకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య తెలిపారు .కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది .ఆ సమావేశానికి కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షత వహించగా, గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి పెంచుకునేందుకు వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరుతున్నారని తెలిపారు. అయితే రైతులకు ప్రకృతి వ్యవసాయం, పురుగుమందుల వాడటం, పంటల సాగు తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బాలయ్య తెలిపారు. మోతాదుకు మించి పురుగు మందులను వినియోగించడం వల్ల పంటల దిగుబడులు తగ్గడమే కాకుండా రైతులకు పెట్టుబడి కూడా అధికమై ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. వాణిజ్య పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతూ రైతులందరూ అవే పంటలను ప్రతి సంవత్సరం సాగు చేయటం వల్ల పంటలకు డిమాండ్ తగ్గిపోయి గిట్టుబాటు ధరలు లభించక పోవటంతో రైతులు తీవ్రంగా నష్టాల పాలవుతున్నారని ఆయన వివరించారు. అందువల్ల రైతులకు పంటల సాగుపై సంపూర్ణ అవగాహన కల్పించవలసిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ




పథకాలు అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా కృషి చేయాలని ఆయన కోరారు. మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య మాట్లాడుతూ, మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. తాను జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రతిసారి మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నానని ,అంతేకాక మండలంలోని అధికారులు చేస్తున్న కృషిని కూడా ప్రస్తావిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం,విద్యుత్తు ,పక్కా గృహాలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆయన కోరారు. గిద్దలూరు సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలు ,చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శాంతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్యశాఖ కృషి చేస్తున్నదని, తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని ,సిబ్బంది కూడా రోగుల కు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కడప వేణుగోపాల్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పల్స్ పోలియో కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తి ఆధారంగా తాము రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రోగులకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందిస్తున్నట్లుగా తెలిపారు. కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య రెవెన్యూ శాఖపై మాట్లాడుతూ, రైతులకు అన్ని వర్గాల ప్రజలకు తాసిల్దార్ కార్యాలయం ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లుగా వివరించి, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంపూర్ణంగా సమాధానం వారిని సంతృప్తి పరిచారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీడీవో సాని కొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ,కొమరోలు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఈ శాంతి, కడప వేణుగోపాల్ రెడ్డి ,చర్ల ప్రభుత్వ హోమియో వైద్యాధికారి అంగం ప్రసాద్, హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస రావు, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, విద్యుత్ శాఖ ఏ ఈ,శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, హెచ్ఈఓ సౌజన్య, ఏపీఓ మహాలక్ష్మి దేవి ,ఎస్సీ బాలురు హాస్టల్ వార్డెన్ రామచంద్రారెడ్డి, బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ ఏ రోజా ,వెలుగు కార్యాలయం సీసీలు మోజెస్, స్వప్న తో పాటు పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎడమ కళ్ళు సహకార సంఘం అధ్యక్షుడు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్, బిజ్జం వెంకట్రామిరెడ్డి ,బిజ్జాల తిరుమల రెడ్డి, ముత్తుముల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకతను గవర్నర్ కు అందిస్తాం

## రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 10**



రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరి రక్షణ కోసం, మధ్య తరగతి నిరుపేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించడం కోసం, వై యస్ జగన్మోహనరెడ్డి మెడికల్ కళాశాలలు తీసుకుని వచ్చా రని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.బుధవారం పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గంలో జరిగిన సంతకాలను రాష్ట్ర గవర్నర్ కు అందజేస్తున్నామని తెలిపారు.ఐదు మండలాల్లో సంతకాల రూపంలో ప్రజాభిప్రాయాన్ని, మెడికల్ కళాశాలల ప్రైవేటికర నను రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న కార్యక్రమాన్ని బాహ్య ప్రపంచానికి తెలుపుతున్నమన్నారు. కూటమి ప్రభుత్వం కుట్ర బుద్దితో మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం చేస్తుందని, ఈ విషయంలో ప్రజా వ్యతిరేకతను కోటి సంతకాల రూపంలో గవర్నరకు తెలిసేలా ప్రజా ఉద్యమం చేపట్టామని, సంతకాల రూపంలో స్వచ్చందంగా ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. అందరికి ఉచితంగా అందవలసిన వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రైవేటువ్యక్తులతో దోస్తీ చేయడం దుర్మార్గం అని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో వైద్య రంగాన్ని ప్రభుత్వాలే నిర్వహిస్తాయని, అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రజల ప్రాణాలను, వైద్య విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడి దారుల చేతులలో పెట్టడం అన్యాయం అని అన్నారు. నియోజకవర్గంలో సేకరించిన దాదాపు 60వేల సంతకాలను పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయానికి తరలించి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డికు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, యం పీపీ దొంత కిరణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీవిశ్వానాద్,దోర్నాల, పుల్లల చెరువు, పెద్దారవీడు, మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి, దోమకాయల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, సర్పంచ్ తమ్మినేని సత్తిరెడ్డి,భూమిరెడ్డి సుబ్బారెడ్డి,సంతోష్ కుమార్, యక్కలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 12న కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి

***ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం.***



**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 10**

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని నెరవేర్చాలని గత 42 రోజులు కాలం సమ్మె అప్పుడు ఒప్పందం చేసుకున్న మినిట్స్ కాపీ ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేసి ధర్నాలో పాల్గొంటున్నామని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణ ఏ మునెమ్మ ఈరోజు గిద్దలూరు సిడిపిఓ కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న నేటికీ అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నెరవేరలేదని అన్నారు. అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనాలు మినీ వర్కర్ల ఇచ్చిన జీవోను అమలు చేయాలని ఐసిడిఎస్ కు సరిపడే నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# మిరియంపల్లి- కంకణాలపల్లిలో “పొలం పిలుస్తుంది” కార్యక్రమం

## గ్రామాల్లో పంటల పరిశీలన - కత్తెర పురుగు నివారణపై సూచనలు

## మొక్కజొన్న పంట పరిశీలించిన వ్యవసాయ అధికారి - రైతులకు కీలక సూచనలు



**త్రిపురాంతకం పెన్ పవర్ డిసెంబర్ 10**

త్రిపురాంతకం మండలం లోని మిరియంపల్లి మరియు కంకణాలపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే జి కంకణాలపల్లి గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించటం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగులను గమనించారు, కత్తెర పురుగు నివారణకు ముందస్తు చర్యగా మొవ్వులో కార్బొఫ్యూరాన్ గుళికలు వేసుకుంటే కొంత వరకు పురుగు ఉధృతి తగ్గించు కోవచ్చని తెలిపారు లేదా ఏమామేక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి. ఎకరానికి 100 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని తెలపటం జరిగింది. అదే విధంగా వరి కోసిన ప్రతి రైతు తొందర పడి దళారులకు నమ్మి మోసపోవద్దు అని తెలపటం జరిగింది. ధాన్యం కోసిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి లేదా వాట్సాప్ ద్వారా షెడ్యూల్ ఇచ్చు కొని ధాన్యం అమ్ముకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా మినుము పంట వేసే రైతుల కోసం వి. బి. ఎన్ రకం మినుము విత్తనాలు మినికిట్స్ రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి అని కావలసిన వారు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, రమేష్ మరియు గ్రామ రైతులు,పాల్గొన్నారు.

# తపాలా బట్వాడాలో ఉత్తమ సేవా సత్కారం అందుకున్న శివ

**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 10**

తపాలశాఖ లో బట్వాడాలో ఉత్తమ సేవలందించి మార్కాపురం సూపరింటెండెంట్ ద్వారా ఉత్తమ సేవా అవార్డును గిద్దలూరు ఎల్ ఎస్ జి పోస్టాఫీసులో పోస్ట్ మెన్ గా పనిచేస్తున్న శీలం శివారెడ్డి అందుకున్నారు. బుధవారం నాడు విట సబ్బారత్నం పంక్షన్ హాలులో తపాలా శాఖ లో ఉత్తమ సేవలందించిన వారిని గుర్తించి ఉత్తమ సేవాప్రోత్సహకాలను బహుకరించారు. అందులో భాగంగా గిద్దలూరు పెద్ద పోస్టాఫీసులో పనిచేస్తున్న శీలం శివారెడ్డి పోస్టు మెన్ గా పనిచేస్తూ తన పరిధిలోని గ్రామాల్లో బట్వాడాను నూటికి నూరు శాతం చేసి తపాలా వినియోగదారులకు సేవలందించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న తపాలా శాఖ శివారెడ్డికి మెడల్, మెమోంటో , ప్రశంషా పత్రం మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ జి వి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకున్నారు.



# ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు సాధించాలి

**ఎంఈఓ రాజాల కొండారెడ్డి**



**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 10**

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్( ఫౌండేషన్ ఇన్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రమాణాలు ఖచ్చితంగా సాధించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి సూచించారు. 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలను అందుకోవడంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బేస్ లైన్ ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థులు అభ్యసనస్థాయిలను గుర్తించి 3 విభాగాల విద్యార్థులను గుర్తించాలి 75 రోజులు కార్యక్రమం అమలు తర్వాత మరొకసారి సర్వే నిర్వహించి సాధించిన విద్యా పురోగతి స్థాయిలను పరిశీలిస్తామన్నారు. వచ్చే ఏడాది మార్చి 24 వ తేది వరకు ప్రతిరోజు సాయంత్రం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం మాత్రమే చేపట్టాలన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు 6 రోజుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్యార్థులలో కనీస ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు కచ్చితంగా సాధించాలని సూచించారు సిఆర్పిలు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ లు ప్రతిరోజు పాఠశాల వారీ ఎఫ్ఎల్ఎన్ అభ్యాసన కార్యక్రమాల అమలును పర్యవేక్షించాల్సి ఉంటుందని తెలిపారు ఈ సమావేశంలో వెలిగండ్ల ఎంఈఓ డి రామిరెడ్డి, సీఆర్పీలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలహాల కాపురం కాంగ్రెస్ ను ఎం చేస్తుందో

**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** కాంగ్రెస్‌లో కలహాలు కామన్. ఓ నేత అంటే మరో లీడర్‌కు పడదు. ఇంకో నాయకుడి ఎదుగుదలను మరొక నేత డైజెస్ట్ చేసుకోలేరు. ఇక పవర్‌లోకి వచ్చాక ఈ గొడవ ఇంకా ఎక్కువైంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలవేళ.. ఇంటి పోరు హస్తం పార్టీకి హెడెక్‌గా మారిందట. మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఆధిపత్య పోరు..సర్పంచ్ ఎన్నికల్లో పోటీనే మార్చేసిందట. ఏ ఊరికి వెళ్లినా కనీసం ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ ఉండటంతో.. ఎక్కడ తమ పుట్టి మునుగుతుందేమోనని టెన్షన్ పడుతున్నారట హస్తం పార్టీ పెద్దలు.అధికార హస్తం పార్టీకి నల్గొండ జిల్లా కంచుకోట. 12 అసెంబ్లీసీట్లు ఉంటే ఒక్క సూర్యాపేటలో మినహా మిగతా 11 సీట్లను తన ఖాతాలో వేసుకుంది కాంగ్రెస్ పార్టీ. జిల్లాలో కీలక పదవులన్నీ కాంగ్రెస్ నేతల చేతుల్లోనే ఉన్నాయి. చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికల్లోనే హస్తం పార్టీకి అసలు సమస్య వచ్చి పడిందట. ఇన్నాళ్లుగా లీడర్ల మధ్య నడిచిన కోల్డ్ వార్ కాస్త.. వర్గపోరుగా మారి..రచ్చకెక్కి ఇంటిపోరును రోడ్డున పడేస్తుందట. ఇప్పటికే పాత, కొత్తగా విడిపోయిన అధికార పార్టీ నేతలుపార్టీలో కుంపటి పెట్టారట. జరుగుతున్న పరిణామాలు తెలుస్తున్నా..నోరెత్తలేని పరిస్థితుల్లో ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని ఆ పార్టీ సీనియర్ లీడర్లే చెబుతున్నారు. ముఖ్యంగా జనరల్ స్థానాల్లోఇటువంటి ఇంటి పోరు ఎక్కువగా ఉందని అంటున్నారు హస్తం నేతలు.ఆధిపత్య పోరుతో పల్లె పోరు అధికార హస్తం పార్టీకి చెమటలు పట్టిస్తోందట. ఉమ్మడి జిల్లాలో దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తే దాదాపు అన్నిచోట్లపోటీ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగానే ఉంటోందట. హస్తం పార్టీ లీడర్లే వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారట. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్..వలస కాంగ్రెస్ లీడర్ల మధ్య గట్టి ఫైట్‌నడుస్తోందట. సీనియర్ కాంగ్రెస్ నేతల అనుచరులు కూడా రంగంలోకి దిగడంతో బుజ్జగింపులు కత్తి మీద సాములాగా మారాయంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు బుజ్జగించినా పెద్దగా ఫలితం ఇవ్వకపోవడంతో తలలుపట్టుకున్నారట.తమ నేతల మధ్య పోటీ ఎక్కడ విపక్షాలకు మేలు చేస్తుందోనన్న టెన్షన్ అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోందట. పైకి మాత్రం ఎవరు గెలిచినా తమ పార్టీ వారే కదా అంటున్నప్పటికీ..ఇంటిపోరు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గానికి చెందిన వారుకూడా నామినేషన్లు వేశారట.మొదటి దశ పోలింగ్ జరిగే మెజార్టీ పంచాయతీల్లో దాదాపుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులే బరిలో ఉన్నారట. రాజకీయంగా ప్రభావం చూపే సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి అనుచరులుబరిలో నిలవడంతో నకిరేకల్ హస్తం రాజకీయం వేడెక్కుతోంది. మార్కెట్ కమిటీల నియామకం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం మధ్య గ్యాప్ పెరిగిందనే ప్రచారం బలంగా ఉంది. అటు మంత్రి,ఇటు ఎమ్మెల్యే కావడంతో సీనియర్ నేతలు కూడా తమకు ఎందుకొచ్చిన లొల్లి అని మౌనంగా ఉంటున్నారట.మంత్రి అండ చూసుకొని కొందరు గ్రామ, మండల స్థాయి నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే వేములవీరేశం అసహనంగా ఉన్నారట. మంత్రి కూడా నో డిస్కషన్స్..మన మనుషులు బరిలో ఉండాల్సిందేనని పట్టుబట్టడంతో పలు చోట్ల పోటీ తప్పలేదని అంటున్నారు. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే వ్యూహాలకు పదునుపెడుతుండటంతో నకిరేకల్ కాంగ్రెస్ రాజకీయం వేడుక్కుతోంది. ఇక తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయులు, దివంగత నేత దామోదర్ రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నామినేషన్లుదాఖలు చేశారు. నియోజకవర్గంలో బరిలో ఉన్నవారిలో ఎక్కువ మంది తమ పార్టీ వాళ్లేనని హస్తం పార్టీ నేతలే చెప్తున్నారు.కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌గా విడిపోయిన క్యాడర్..ఎవరికి వారు నామినేషన్లు వేశారు.నియోజకవర్గంలోని 90శాతం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సపోర్టర్సే బరిలో ఉన్నారుట. పలుచోట్ల ముగ్గురు కాంగ్రెస్ మద్ధతుదారులు పోటీలో ఉండటంతో క్యాడర్ తలలు పట్టుకుంటున్నారట. ఓవైపు ఎమ్మెల్యే వర్గం, మరోవైపుదామోదర్ రెడ్డి వర్గంగా విడిపోయి ఎవరికి వారు పోటీ చేస్తుండడంతో ఎవరికి ఎవరు నచ్చచెప్పాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందట.సూర్యాపేట నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి వర్గంగా విడిపోయిబరిలో నిలిచారు. ఇక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చెందిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లోనూ పలుచోట్ల సొంత పార్టీ నేతలే పోటీ పడుతుండటం ఆశ్చర్యంగా మారింది. మొదటి నుంచి పార్టీని నమ్ముకొనిపనిచేస్తే..రాకరాక ఈ సారి అవకాశం వచ్చిందని..సమీకరణాల పేరుతో కొత్తవారికి టికెట్ ఇస్తున్నారంటూ పాత క్యాడర్ తీవ్ర ఆందోళనకు గురవుతోందట.మిర్యాలగూడలో కూడా పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతల మధ్యేహోరాహోరీ పోరు కొనసాగుతోంది. పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు కాకపోవడం..ఎవరు గెలిచినా తమ పార్టీనే కదా అన్న ధీమాతో ఎమ్మెల్యేలు పలుచోట్ల పల్లె పాలిటిక్స్ జోలికి పోవడం లేదు. ఎవరు గెలిచినా పార్టీకి నష్టంలేదని ఎమ్మెల్యేలే అంటున్నారట. అయితే ముఖ్యనేతలను నమ్ముకొని పోటీ చేసి ఆర్థికంగా నష్టపోతే తమ పరిస్థితి ఏంటని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారట.మరోవైపు అధికార పార్టీ అన్న తర్వాత ఆశావహులుఎక్కువగా ఉంటారని కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదే అదనుగా వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో తమ మద్ధతుదారులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఉవ్విళ్లూరుతోంది. పలుచోట్ల వామపక్ష పార్టీలతో అవగాహన కుదుర్చుకుంటూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు గులాబీ లీడర్లు.



# పవన్ సార్.. ఇదీ మీ బాధ్యతే.. ఇంకా ఆర్నేళ్లే టైము!


ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన పరిధిలో శాఖలపై స్పష్టమైన ముద్ర వేస్తున్నారు. పంచాయతీరాజ్, అటవీ శాఖలను పర్యవేక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఆయా శాఖల్లో వినూత్న కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. ఆ మధ్య శేషాచలం అడవుల్లో కాలిబాటన రెండు కిలోమీటర్లు నడిచి ఎర్రచందనం చెట్ల అక్రమ నరికివేతను అడ్డుకునే యాక్షన్ ప్లాన్ ను రెడీ చేశారు డిప్యూటీ సీఎం. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పల్లెపండుగ, పశువుల హాస్టళ్లు వంటి కార్యక్రమాలతో అభివ ృద్ధి పరుగులు తీయిస్తున్నారు. తాజాగా పల్లె పండుగ-2.0 ను ప్రారంభించారు. అదే సమయంలో ఎప్పటి నుంచో పంచాయతీరాజ్ అధికారులు డిమాండ్ చేస్తున్న పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి కొత్తగా డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టులను స ృష్టించారు. రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో మినీ కలెక్టరేట్ల మాదిరిగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. అయితే ఇలా తన పనితీరుతో పంచాయతీరాజ్ శాఖను పరుగులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ ఓ ముఖ్యమైన పనిని విస్మరించారని అంటున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం కొత్త జిల్లాల ఏర్పాటు, నియోజకవర్గాల పునర్విభజనపై ప్రభుత్వం ద ృష్టి సారించింది. విభజన సమయంలో 13గా ఉన్న జిల్లాలను గత వైసీపీ ప్రభుత్వం 26కు పెంచింది. ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక జిల్లా చొప్పున కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం అరకు పార్లమెంటును రెండు జిల్లాలుగా విభజించడంతో 25 పార్లమెంటు నియోజకవర్గాలు 26 జిల్లాలు అయ్యాయి. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా మరో మూడు జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర?యించింది. త్వరలో జనగణన ప్రారంభం కానున్నందున వీలైనంత త్వరగా కొత్త జిల్లాలను ప్రారంభించాలని నిర?యించింది. దీంతో పోలవరం, మదనపల్లె, మర్కాపురం జిల్లాలకు త్వరలో గెజిన్ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ఇలా జిల్లాలను విభజిస్తున్న ప్రభుత్వం.. జిల్లా పరిషత్ ల విభజనను విస్మరించడంపైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 26 జిల్లా పరిషత్తులు ఉండాల్సివుంది. అయితే వైసీపీ ప్రభుత్వం జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 13 ఉమ్మడి జిల్లాలకు 13 జిల్లా పరిషత్తుల ద్వారా పాలనా వ్యవహారాలు సాగిస్తున్నారు. జిల్లా అభివ ృద్ధిలో ప్రధాన భూమిక పోషించే జిల్లా పరిషత్తులను విభజించడంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కూడా శీతకన్ను వేసినట్లు చెబుతున్నారు. అయితే జిల్లా పరిషత్ లకు పాలక వర్గాలు ఉండటంతో ప్రస్తుతం విభజన సాధ్యం కాదనే వాదన వినిపిస్తోంది. కానీ, మరో ఆరు నెలల్లో జిల్లా పరిషత్తు పాలక వర్గాల పదవీకాలం పూర్తికానుండటంతో ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలనే డిమాండ్ వినిపిస్తోంది. కొత్తగా డీడీవో వ్యవస్థను తీసుకువచ్చిన డిప్యూటీ సీఎం తన శాఖ పరిధిలో జిల్లా పరిషత్ విభజనపై ద ృష్టి పెట్టాలని నేతలు కోరుతున్నారు. మూడు కొత్త జిల్లాలు ఏర్పాటు ప్రక్రియ పూర్తయిన తర్వాతైనా జిల్లా పరిషత్తులపై ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ ద ృష్టికి ఈ సమస్య రాలేదా? లేక సమయం ఉందని వదిలేశారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం ముందుగా మేల్కొంటే కొత్త జిల్లాలకు జిల్లా పరిషత్ కార్యాలయాలను సమకూర్చుకోవడం అవుతుందని, లేని పక్షంలో కలెక్టరేట్ల వలే అద్దె భవనాలలో కొనసాగాల్సివస్తుందని అంటున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ తలచుకుంటే జిల్లా పరిషత్తుల విభజన వెంటనే మొదలయ్యే చాన్స్ ఉందని అంటున్నారు.



# క్రాష్ అయినప్పుడే కొనేయాలి.. అతడి తాజా పోస్టు చూశారా?

ధనవంతుడు.. సంపన్నుడు ఒకడేనా? ఈ రెండు పదాల అర్థాలు ఒకటే అవుతాయా? అంటే అవునని చెబుతారు చాలామంది. కానీ.. వాస్తవంలో ఆ రెండింటి అర్థాలు వేరు. ప్రపంచంలో అత్యుత్తమ వంద పుస్తకాల్లో ఒకటిగా చెప్పే రిచ్ డాడ్.. పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన పోస్టు చేసే ట్వీట్ లు సంపదను ఎలా చూడాలన్న దానిపై స్పష్టత ఇచ్చేలా ఉంటుందని చెప్పాలి.అంతేకాదు.. సంపదను క్రియేట్ చేసుకునే విషయంలో ఫాలో కావాల్సిన అంశాల్ని ఆయన తనదైన శైలిలో చెబుతుంటారు.తాజాగా అలాంటి విషయాలు కొన్నింటిని షేర్ చేసుకున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలినప్పుడు ధనవంతులు కావటం ఎలా? అన్న విషయాన్ని ఆయన చెబుతూ.. ఎంతో విలువైన సూచనల్ని సింపుల్ గా.. అందరికి అర్థమయ్యేలా చెప్పేయటం విశేషం. ధనవంతుడ్ని డాలర్లలో కొలుస్తారని.. సంపన్నుడ్ని సమయంతో కొలుస్తారన్న ఆయన.. “ఉదాహరణకు ఒక ధనవంతుడు ‘నా బ్యాంక్ అకౌంట్లో మిలియన్ డాలర్లు ఉన్నాయి’ అని అనొచ్చు. అదే సమయంలో ఒక సంపన్నుడు‘నేను ఈ రోజు పని చేయకపోయినా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏడు నెలలు జీవిస్తా’ అని చెబుతాడు. ఈ ఇద్దరిలో నువ్వు ఎవరి తీరును అనుసరిస్తావు అని ప్రశ్నిస్తూ.. “నువ్వు డబ్బు ఎక్కువగా సంపాదించటానికి పని చేస్తున్నావా? దీరికాలంగా సంపదను నిర్మించుకొని నిజమైన ధనవంతుడు కావటానికి పని చేస్తున్నావా?



ధనవంతుడు డబ్బు సంపాదించాలి. అదే సమయంలో సంపన్నుడి కోసం డబ్బు పని చేస్తుంది” అని పేర్కొన్నారు.

ఆర్థిక సంక్షోభ సమయంలో సంపదను పెంచుకోవటానికి మీరేం చేస్తారు? అని ప్రశ్నిస్తూ.. “ఇప్పుడే ప్లాన్ చేసుకోవటం మంచిది. ఎందుకంటే కఠిన ఆర్థిక పరిస్థితులు తలత్తే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. జాగ్రత్తగా ఉండు” అని హెచ్చరించిన ఆయన తన వరకు తాను ఏం చేశాడన్న విషయాన్ని వెల్లడించారు. ‘ప్రపంచ ఆర్థిక సంక్షోభ సమయంలో అనేక ఆస్తుల ధరలు తగ్గుతాయి.తక్కువ ధరకు మంచి ఆస్తులు కొనుగోలు చేసే అవకాశాలు వస్తాయి. ఆ సమయంలోరియల్ ఎస్టేట్ వంటి ఆస్తులు కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో మరింత ధనవంతులు అవ్వొచ్చు. నేను మూడు ఆర్థిక సంక్షోభాల సమయంలో ఈ సూత్రాన్నే ఫాలో అయ్యా’ అని చెప్పటం ద్వారా ప్రపంచ ఆర్థిక సంక్షోభం వేళలో ఏం చేయాలన్న విషయంపై పూర్తి స్పష్టతను ఇచ్చారని చెప్పాలి.

# గోనె సంచెలు ఏవీ...

**గుంటూరు, డిసెంబర్ 10, పెన్ పవర్:** పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన శాఖలో జరిగే విషయాలను పట్టించుకోవడం లేదు. రైతులు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు గోనెసంచీలు లేక అవస్థలు పడుతున్నారు. వరికి గిట్టుబాటు ధర లభించడం లేదని వాపోతున్నారు. గత ప్రభుత్వం పై విమర్శలు చేయడం మాని నాదెండ్ల మనోహర్ రైతుల గోడును పట్టించుకోవాలని కోరుతున్నారు. దిగుబడి తగ్గడమే కాకుండా, ఖర్చు ఎక్కువయి.. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వరికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎకరాకు నలభై నుంచి యాభై బస్తాలు పండాల్సిన వరి, ఈ ఏడాది ఇరవై నుంచి ఇరవై ఐదు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు వాపోతున్నారు.ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకోలేదు. టోకెన్లు ఇంత వరకూ జారీ కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. తేమ ఎక్కువగా ఉందని అధికారులు కొనుగోలుకు తిరస్కరిస్తున్నారు. గోనె సంచిలు కూడా తమకు అందడం లేదని రైతులు చెబుతున్నారు. 48 గంటల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినప్పటికి ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవలేదు. దీంతో కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిల్లర్లు సిండికేట్ అయి రైతులను దోచుకుంటున్నారని అన్నదాతలు ఆవేశంగా చెబుతున్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఈ వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేమ 16 శాతం ఉంటేనే కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు షరతులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. క ృషా? జిల్లాలోనే ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గత ఏడాది 2,500 నుంచి 2,700 క్వింటాల్ కు పలికిన ధర ఈ ఏడాది పదిహేను వందల నుంచి పదిహేడు వందల రూపాయలకు పడిపోయిందని రైతులు చెబుతున్నారు. గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు గోదాముల్లో ధాన్యాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మొంథా, దిత్వా తుపాను దెబ్బకు తీవ్రంగా నష్టపోయిన రైతులు, ఎకరాకు పదివేల రూపాయల వరకూ నష్ట పోవాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. అప్పులు ఇచ్చిన వాళ్లు తమ మీద పడి వడ్డీతో పాటు కట్టాలని హుకుం జారీ చేస్తున్నారన్నారు. నాదెండ్ల మనోహర్ ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులను దళారులను దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు

### షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ హెచ్చరిక

### ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

### ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించం

### డబ్బు-మద్యం పంపిణీ చేస్తే చర్యలు తప్పవు

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేఛాయుత వాతావరణంలో ప్రజలు ఎన్నికల నియమాలని అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిఐ విజయకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు, గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని సీఐ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 405 10 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, మొత్తం 500 మంది పోలీసు సిబ్బంది పహారా కాస్తారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు ఏసీపీలు, ఆరు మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు తదితర సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా ఆటంకపరిచిన అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విజయకుమార్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేక్షించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు..

# ధర్మవరంలో దానధర్మాలు.. ‘గుడ్ మార్నింగ్’లాంటి కార్యక్రమం కానేకాదు!

ధర్మవరం నియోజకవర్గం అంటే టక్కున గుర్తుకు వచ్చేది ‘గుడ్ మార్నింగ్ ధర్మవరం’ కార్యక్రమమే.. వైసీపీ ఐదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రోజూ చేసిన ఈ కార్యక్రమం యూట్యూబ్ లో బాగా వైరల్ అయ్యేది. అధికారులు, వైసీపీ నేతలను వెంటేసుకుని ధర్మవరం పట్టణంలోని వీధులన్నీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకునేవారు కేతిరెడ్డి. అయితే ఆయన కార్యక్రమం యూట్యూబ్ లో ఇతర ప్రాంతాల వారిని ఆకర్షించినట్లు... ధర్మవరం వాసులను ఆకట్టుకోలేకపోయిందేమో, గత ఎన్నికల్లో కేతిరెడ్డికి వ్యతిరేకంగానే తీర్పు ఇచ్చారు. ఆయన స్థానంలో ఎమ్మెల్యేగా గెలిచిన బీజేపీ నేత సత్యకుమార్ యాదవ్ ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. కేతిరెడ్డికి భిన్నంగా పనిచేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ తనదైన స్టైల్ లో ధర్మవరంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అంటున్నారు.ఇటీవల తన నియోజకవర్గంలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు అందరికీ తన సొంత డబ్బులతో ఫీజులు కట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్.. తాజాగా మరో సేవా కార్యక్రమానికి తెరతీశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ను ధర్మవరం రప్పిస్తూ గురువారం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంత్రి సత్యకుమార్ తన కుమార్తె పేరుతో 15 ఏళ్ల నుంచి నడుపుతున్న ‘సంస్కృతి సేవా సమితి’ తరపున విద్యార్థులు, నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివుతున్న సుమారు 2 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందచేయాలని తాజాగా నిర్ణయించారు. గురువారం ఒకేసారి సైకిళ్లను విద్యార్థులకు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తోపాటు పలువురు బీజేపీ అగ్రనేతలు పాల్గొనబోతున్నారు.

సైకిళ్ల కొనుగోలుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని సంస్కృతి సేవా సమితి సుమారు రూ.98 లక్షలను వ్యయం చేసింది. నియోజకవర్గంలో 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు 2,087 మందికి అవసరమైన ఫీజు కింద రూ.2,60,875ను జిల్లా విద్యా శాఖ ద్వారా మంత్రి గత వారం చెల్లించారు. అలాగే ధర్మవరంలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను రూ.35 లక్షలతో నిర్మించారు.

**సేవా కార్యక్రమాల పరంపర**

మంత్రి సత్యకుమార్ తన కుమార్తె ‘సంస్కృతి’ పేరుతో ఏర్పాటుచేసిన సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెంది డిగ్రీ పూర్తి చేసిన 25 మందిని సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రెండేళ్ల కాల పరిమితితో ఓ కోచింగ్ సంస్థ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు కిందటేడాది సెప్టెంబరు నుంచి ప్రారంభమయ్యాయి. ఉచిత శిక్షణ, అన్ని ఖర్చుల కింద కలిపి రెండేళ్లకు కలిపి సుమారు కోటి వరకు వ్యయమవుతుంది. అదేవిధంగా నియోజకవర్గంలో నిర్వహించిన ‘మెగా జాబ్ మేళా’ ద్వారా 2,400 మందికి ఉద్యోగాలు కల్పించారు. స్కిల్ డెవలప్మెంటు ద్వారా మరో 2,066 మందికి ఉద్యోగాలు లభించాయి. సంస్కృతి సేవా సమితి ద్వారా పాఠశాలలు, హాస్టళ్లలో 50 ఎల్పీహెచ్ ఆర్ఓ వాటర్ ప్లాంట్సును ఏర్పాటు చేస్తున్నారు. ధర్మవరంలోని పోతుకుంట బీసీ కాలనీలో 2500 ఎల్పీహెచ్ సామర్థ్యంతో, కేతిరెడ్డి కాలనీలో 1000 ఎల్పీహెచ్ సామర్థ్యంతో ఆర్ ఓ ప్లాంట్లను రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేశారు. అలాగే ధర్మవరంలోనే మంచినీరు కోసం 5 వాటర్ ఏటీఎంలను రూ.15 లక్షలతో సమకూర్చారు. అదేవిధంగా మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల, ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు, మరిన్ని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి భిన్నంగా పనిచేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సైలెంటుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ వెళుతున్నారని ప్రశంసలు అందుకుంటున్నారు.

# 3,250 సార్లు కాలినడకనే తిరుమలకు..

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని ఒకసారి దర్శించుకుంటేనే జన్మ ధన్యమైందని భక్తులు ఆనంద సాగరంలో తేలిపోతారు. అలాంటిది రెండుసార్లు కాదు.. ఇరవై సార్లు కాదు.. ఇప్పటి వరకు ఏకంగా 3,460 సార్లు ఆ దేవదేవుణ్ని దర్శించుకున్నారు 71 ఏళ్ల ఓ భక్తాగ్రేసరుడు. అందులో 3,250 సార్లు కాలినడకనే తిరుమల వెళ్లడం మరో విశేషం. తిరుపతికి చెందిన వెంకట రమణమూర్తి ఎస్‌బీఐలో మేనేజర్‌గా చేసి 2014లో రిటైరయ్యారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కాలేజీ భవనం పైనుంచి దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసాడు. నారాయణ కాలేజీ భవనం పైనుంచి దూకి.. చంద్రగిరి మండలం అగరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి మహిధర్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వేధింపులు భరించలేక మూడు అంతస్తుల భవనం పైనుంచి దూకినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మహిధర్ రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి స్నేహితులు, కాలేజీ సిబ్బంది అతడిని అమర హాస్పిటల్లో
చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి హౌస్ అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. కొండ్రాలవుపాలెంలోని అయన ఇంటి దగ్గర పోలీసులు మోహరించారు. దెందులూరు సంతపేట నుంచి ప్రదర్శనకు వైసీపీ ఏర్పాట్లు చేసింది. దెందులూరులోనే బుధవారం ఈరోజు టీడీపీ సమావేశం చేసింది. ఈ నేపధ్యంలో ముందస్తుగా అబ్బయ్యచౌదరిని హౌస్ అరెస్టు చేసారు.


## ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు.. ఇదే సీఎం చంద్రబాబు విజన్:



**హైదరాబాద్ పెన్ పవర్:** శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలుమంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది.భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వ ృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఇందుకుఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీ నుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం అని చెప్పారు.
దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతాంఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్ తో రెండు గంటల పాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలనేది సీఎంచంద్రబాబు విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ స ృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్‌వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేశ్ చెప్పారు.

## డిప్యూటీ సీఎం ఫోటో మార్ఫింగ్ పోలీసులకు పిర్యాదు చేసిన కిరణ్ రాయల్

### వైసీపీకి హెచ్చరిక




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ సోషల్ మీడియా హద్దు దాటుతుంది. పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకుంటూ చూస్తూ ఊరుకోం. ఇష్టానుసారం పోస్టులు పెడితే తాట తీస్తామని జనసేన నేత కిరణ్ రాయల్ హెచ్చరించారు.
కిరణ్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా మొదట వినియోగించింది జనసేన పార్టీనే. కొందరు వైసీపీ పేటీఎం బ్యాచ్ తమ పేజీలో ఆర్థిక నేరస్తుడు జగన్ కాళ్లు డిప్యూటీ సీఎం మొక్కినట్లు ఫోటోలు వైరల్ చేస్తున్నారు. మేము మారారేగ్ ఫోటోలు పోస్ట్ చేయడం మొదలెడితే మీ కాపురాలు కూలిపోతాయి. పరకామణి కేసులో జనసేన నాయకులు 30 లక్షలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు . అయితే ఈ ఘటనలో భూమన ఫ్యామిలీకి 30 కోట్ల మేర పరకామణి కేసులో స్వాహా చేశారా. వైసీపీ పేటీఎం బ్యాచ్ పోస్టులపై పోలీసులకు పిర్యాదు చేశామని అన్నారు.ఈ కార్యక్రమలో జనసేన లీగల్ సెల్ నాయకులు శ్రీ హరి, శివ కుమార్ ,రాహుల్,జనసేన నాయకులు నోజ్, లోకేష్, ముని, పురుషోత్తం ఇతరులు పాల్గొన్నారు

# తుంగతుర్తిలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలను సహించేది లేదు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్: పెన్ పవర్:** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న హత్యా రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల కేటీఆర్ అయన దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.
"ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. అధికార మదంతో కాంగ్రెస్ గూండాలు సాగిస్తున్న అరాచకాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు," అని కేటీఆర్ హెచ్చరించారు గత రాత్రి లింగంపల్లి గ్రామంలో సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఉప్పుల మల్లయ్య మ ృతి చెందగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తో పాటు మరో 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. కార్యకర్తలకు కేటీఆర్ భరోసా ఈ ఘటన తెలిసిన వెంటనే కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. "పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఎవరూ అధైర్య పడవద్దు. మరణించిన కార్యకర్త కుటుంబానికి మరియు గాయపడిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుంది," అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణలో ఇలా



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోనూ ఉష్ో?గ్రతలు పడిపోతున్నాయి. డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 16వ తేదీ దాకా చలి గాలులు వీస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు. రాబోయే 7 రోజుల్లో చలిగాలులకు సిద్ధంగా ఉండాలని
చెప్పారు. డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ మధ్య చలిగాలులు ఎక్కువగా ఉంటాయన్నారు. తాజాగా ఉదయంపూట అనేక ప్రాంతాల్లో ఉష్ో?గ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి సంగారెడ్డిలో 6.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ో?గ్రత నమోదైంది. అసిఫాబాద్ 6.6, ఆదిలాబాద్ 6.8, వికారాబాద్ 7.8, కామారెడ్డి 8.2, నిజామాబాద్ 8.4, మెదక్ 8.4, రంగారెడ్డి 8.4, సిద్దిపేట 8.9, నిర్మల్ 9.0, సిరిసిల్ల 9.2 ఉష్ో?గ్రతలుఈ ఉదయం నమోదు అయ్యాయి.భాగ్యనగరంలోనూ చలి వణికిస్తోంది. శేరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 10.1, అల్వాల్ 10.6, బీహెచ్‌ఈఎల్ 10.6, ఆర్సీ పురం 12.2, నేరెడ్‌మెట్ 12.4, చందానగర్12.4, కంచన్‌భాగ్ 13.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ో?గ్రతలు నమోదు అయ్యాయి.జనాలు విపరీతమైన చలి కారణంగా ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోతున్నారు. మంటలకు దగ్గరగా ఉంటున్నారు. ఏఎస్ఆర్ జిల్లాలోనిఅనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయంపూట ఎటు వెళ్లలేని పరిస్థితి. పొగమంచుతో దారులు సరిగా కనిపించడం లేదు. ఆదివారం జి మాడుగులలో 5.3 డిగ్రీల సెల్సియస్, ముంచింగిపుట్టులో7.7 డిగ్రీలు, అరకు వ్యాలీలో 8.9, లంబసింగిలో 9.5 డిగ్రీల ఉష్ో?గ్రతలు నమోదయ్యాయి. చింతపల్లె వద్ద 9.5 డిగ్రీలుగా నమోదైంది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం గడ్డకట్టే పరిస్థితులు ఉన్నాయనిస్థానికులు చెబుతున్నారు. విశాఖ నగరంలో అత్యల్ప ఉష్ో?గ్రత 17.4 డిగ్రీలకు పడిపోవడంతో ప్రజలు చలిగా భావించారు. శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో ఆదివారం 15.7 డిగ్రీల ఉష్ో?గ్రత నమోదైంది.ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా తీరప్రాంతం, రాయలసీమ ప్రాంతాలలో ఆదివారం కనిష్ట ఉష్ో?గ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. రాబోయే రోజుల్లో కనిష‘ ఉష్ో?గ్రతలు మరింత తగ్గనున్నట్టుగా వాతావరణ
శాఖ అంచనా వేసింది.దిత్వా తుపాను, వర్షపాతం కారణంగా నవంబర్‌లో పర్యాటకుల రాక తగ్గిందని ఏఎస్ఆర్ జిల్లాలోని స్థానికులు తెలిపారు. మళ్లీ పర్యాటక రాక పెరుగుతుందని భావిస్తున్నారు.అంతకుముందునవంబర్ 19వ తేదీన చింతపల్లెలో ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ో?గ్రత 6.8 డిగ్రీలుగా నమోదైంది. జనవరి 8, 2023లో చింతపల్లెలో 1.5 డిగ్రీల సెల్సియస్‌ని తాకింది. ఉదయం వేళల్లో ప్రయాణికులు ఎటైనావెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కప్పేస్తుంది. రహదారులు కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో మరింత ఉష్ో?గ్రతలు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# లోకల్ లైట్...




**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:**
పార్టీ పవర్‌లో లేదు. పైగా సిచ్యువేషన్స్ బాలేవు. పోనీ పట్టుబట్టి అభ్యర్థులను గెలిచిపించినా..ఎన్నికయ్యాక వాళ్లు పార్టీలో ఉంటారో జంప్ అవుతారో తెలియదు. ఎందుకొచ్చిన టెన్షన్. లైట్ తీసుకుంటే పోలా అంటోందట బీఆర్ఎస్. అందుకే సర్పంచ్ ఎన్నికలపై గులాబీ పార్టీ సీరియస్‌గా ఫోకస్ పెట్టడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని జిల్లాల టూర్ చేస్తుంటే..బీఆర్ఎస్ మాత్రం కనీసం పట్టించుకోవడం కాదు కదా..ఓ సమీక్ష కూడా చేయకపోవడం చర్చకు దారితీస్తోంది .తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రాజకీయం అంతకంతకు హీటెక్కుతోంది. నువ్వానేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు. చాలా చోట్ల కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ బలపరి చిన అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అయితే పంచాయతీ ఎన్నికల వేళ..జిల్లా టూర్‌లో బీఆర్ఎస్‌పై విమర్శల దాడి చేస్తున్నారు. ప్రజాపాలన రెండేళ్ల సంబరాల పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్న రేవంత్..సర్పంచ్ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని వరాల జల్లులు కురిపిస్తున్నారు. వెళ్లిన చోటల్లా పెద్దఎత్తున నిధులను మంజూరు చేస్తూ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు ముఖ్యమంత్రి. సాధ్యమైనంత వరకు మెజారిటీ పంచాయతీలను గెలుచుకోవాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ఇండైరెక్ట్‌గా పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెబుతున్నారు. దీన్ని బట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలను ఎంత సీరియస్‌గా తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు.ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాత్రం పంచాయతీ ఎన్నికలను లైట్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి తర్వాత ఇంకాస్త నిరాశ చెందిన గులాబీ పార్టీ ఇంకా దాని నుంచి బయటకు రాలేకపోతోందన్న చర్చ జరుగుతోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు అంటే ఎలాగూ అధికార పార్టీదే పైచేయి ఉంటుంది. పైగా పట్టుబట్టి అభ్యర్థులను పెట్టి గెలిపించినా వారు పార్టీలో ఉంటారో లేదోనన్న డైలమా ఉందట. అన్నింటికి మించి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఫండింగ్ చేయడం కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇంచార్జ్‌లకు ఇప్పుడున్న పరిస్థితుల్లో భారంగా మారనుంది.ఈ అంశాన్నింటిని ద ృష్టిలో పెట్టుకుని సర్పంచ్ ఎన్నికలను లైట్ తీసుకుందట బీఆర్ఎస్. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉంటుంది కాబటి..అప్పుడు ఎంతో కొంత ఫోకస్ చేయాలని భావిస్తోందట. మెయిన్‌గా అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పని చేసుకుంటూ పోవాలనేది బీఆర్ఎస్ కారు పార్టీ ఆలోచనగా చెబుతున్నారు. 20 నుంచి 30 నియోజకవర్గాలు మినహా మిగతా నియోజకవర్గలో బీఆర్ఎస్ నేతలు పంచాయతీ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలంగాణ భవన్ వర్గాల్లోనే చర్చ నడుస్తోంది. పార్టీ క్యాడర్ స్ట్రాంగ్‌గా ఉన్నచోట..ఎమ్మెల్యేలు అండదండలు ఉన్న దగ్గర..కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటున్నారట బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు. రాష్ట్ర పార్టీ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదని..అంతర్గతంగా మాజీ మంత్రులు ఓసారి జిల్లాల వారీగా సమీక్ష చేశారని అంటున్నారు .పంచాయతీ ఎన్నికలను కారు పార్టీ లైట్ తీసుకోవడానికి ఎన్నో రీజన్స్ ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలిపించుకున్నా ఆ తర్వాత వాళ్లను అధికార కాంగ్రెస్.. పార్టీలో చేర్చుకుంటుందని బీఆర్ఎస్ భావిస్తోందట. ఇప్పటికే చాలాచోట్ల బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలనుకున్న సర్పంచ్
అభ్యర్థులు..కాంగ్రెస్ నేతల ప్రలోభాలకు వెళ్లిపోయారని గులాబీ పార్టీ నేతలు వాపోతున్నారు. దీంతో కారు పార్టీ నుంచి పోటీ చేసేందుకు కొన్నిచోట్ల అభ్యర్థులు కూడా లేరన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ తాము బలపరిచిన అభ్యర్థులు గెలిచినా..అభివ ృద్ధి పేరుతో హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా స్థానిక ఎన్నికలపై పార్టీ చేతులు ఎత్తేస్తే రానున్న రోజుల్లో క్యాడర్ చేజారిపోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్‌లో అంతర్గత చర్చ జరుగుతోంది

# ఇండిగోకు కేంద్రం షాక్...



**ముంబై, డిసెంబర్ 10, పెన్ పవర్:** ఇటీవల 2 వేలకు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన సంక్షోభం ద ృష్ట్యా.. కేంద్రం ఇండిగో సంస్థకు భారీ షాక్ ఇచ్చింది. ఇండిగో సంస్థ 10 శాతం విమానాలను తగ్గించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రోజుకు 200 ఇండిగో విమానాలు నిలిచిపోనున్నాయి. అయినప్పటికీ.. అన్ని మార్గాల్లో తమ సర్వీసులను కొనసాగిస్తామని ఇండిగో ప్రకటించింది.దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో సంస్థకు సంబంధించి.. ఇటీవల నెలకొన్న సంక్షోభం ఇప్పుడిప్పుడే సద్దుమణిగిపోతోంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలను సాగించేందుకు.. అన్ని రకాలుగా క ృషి చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇక వేలాది విమానాలు రద్దు కావడం వల్ల.. వేల మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడటం, కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల 2000కు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన తీవ్ర సంక్షోభం వేళ.. కేంద్ర పౌరవిమానయాన శాఖ.. ఇండిగో సంస్థపై కొరఢా ఝుళిపించింది. ఇండిగో సంస్థ తమ మొత్తం కార్యకలాపాల్లో 10 శాతం తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది కొద్ది రోజులుగా ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో రద్దు కావడం, ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి ప్రధానంగా సిబ్బంది రోస్టర్ నిర్వహణలో లోపాలు.. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలకు అనుగుణంగా.. ఇండిగో సంస్థ తమ షెడ్యూల్‌ను మార్చుకోకపోవడం కారణమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు.. స్వయంగా పార్లమెంటు వేదికగా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థ కార్యకలాపాలను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడానికి.. విమానాల రద్దులను తగ్గించడానికి ఈ 10 శాతం సర్వీసుల కోత అవసరమని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ భావించింది. అయితే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మాత్రం.. మొదట్లో 5 శాతం సర్వీసుల కోత విధించాలని నిర?యించగా.. తాజాగా విమానయాన మంత్రిత్వ శాఖ మాత్రం దాన్ని 10 శాతానికి పెంచింది.ఇండిగో సంస్థ.. రోజుకు దాదాపు 2200 విమానాలను నడుపుతుంది. తాజా 10 శాతం తగ్గింపు వల్ల.. 200కు పైగా విమానాలు రద్దు కానున్నాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలను పాటించాలని ఆదేశిస్తూ.. ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మంత్రిత్వ శాఖ కార్యాలయానికి పిలిపించారు.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశించిన 10 శాతం సర్వీసుల కోతకు తాము కట్టుబడి ఉన్నామని.. ఇండిగో సంస్థ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన చేసింది. ఈ 10 శాతం విమానాలు నడవకపోయినా.. ఇండిగో సంస్థ తన అన్ని గమ్యస్థానాలను మునుపటిలాగే కవర్ చేస్తుందని తెలిపింది.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇండిగో సంస్థకు పలు ఆదేశాలు జారీ చేసింది. విమాన టికెట్ ధరలపై పరిమితిని పాటించడం.. విమాన ప్రయాణికుల సౌకర్యం కోసం చర్యలు తీసుకోవడం.. డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రభావితమైన విమానాలకు 100 శాతం రీఫండ్‌లు పూర్తి అయ్యాయని ఇండిగో

ధృవీకరించింది. మిగిలిన రీఫండ్‌లు, లగేజీని అప్పగించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కఠినమైన సూచనలు జారీ చేశారు.ఈ విషయంలో దర్యాప్తు ప్రారంభించి విమానయాన సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో ప్రకటించారు. దర్యాప్తులో తేలిన విషయం ఆధారంగా ఇండిగో సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు.. ఈ సంక్షోభం నుంచి బయటపడడానికి తమ కార్యకలాపాలు ఇప్పుడు గాడిన పడుతున్నాయని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ అంతకుముందు ట్వీట్ చేసినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర?యం తీసుకుంది.

# ఇటు నుంచి రెండు.. అటు నుంచి నాలుగు



**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు అనిపించుకుంటున్నారు. తమ పార్టీ అధినేత కుమార్తె అని కూడా బీఆర్ఎస్ నేతలు చూడటం లేదు. తమపై విమర్శలు చేసిన వెంటనే రియాక్ట్ అవుతున్నారు. బీఆర్ఎస్ లో ఉండగా వంగి వంగి నమస్కారాలు చేసిన వారే నేడు తిట్లదండకాన్ని అందుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ కు గురయిన తర్వాత కల్వకుంట్ల కవిత ప్రజా సమస్యలపై స్పందిస్తే బాగుంటుందని, కానీ కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన ఎమ్మెల్యేలు, మంత్రులపై తీవ్ర విమర్శలు చేస్తుంటే అది కేసీఆర్ పాలనపైనే పడినట్లు కాదా? అని గులాబీ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ జాగృతి పేరిట రాష్ట్రంలో పర్యటించవచ్చు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న ప్రజా సమస్యలను కూడా ఆమె ప్రస్తావించవచ్చు.కానీ బీఆర్ఎస్ నేతలపై ఆమె విమర్శలు చేయడం ఇప్పుడు పార్టీకి ఇబ్బందికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కల్వకుంట్ల కవిత చేస్తున్న విమర్శలు బీఆర్ఎస్ కు రాజకీయంగా ఇబ్బందికరంగా మారుతున్నాయి. అందుకే ప్రతి దాడి చేస్తున్నారు. కవిత రెండు విమర్శలు చేస్తే బీఆర్ఎస్ నేతలు మాత్రం తగ్గకుండా పూర్తి స్థాయిలో కవితను కార్నర్ చేస్తుండటంతో గులాబీ పార్టీ అభిమానులు లోపల బాధపడుతున్నారు. అదే సమయంలో కవిత కూడా సంయమనం పాటించాలని కోరుతున్నారు. ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై విమర్శలు కల్వకుంట్ల కవిత చేయడంతో ఆయన లిక్కర్ రాణి అంటూ వ్యాఖ్యానించారు.తాజాగా కూకట్ పల్లిలో తిరుగుతూ బీఆర్ఎస్ బీటీం, యూటీం అంటూ మల్లారెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలపై కల్వకుంట్ల కవిత విరుచుకుపడటంతో అందుకు దీటుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. . కవిత చరిత్ర ఏంటో తనకు తెలుసునని ఆయన అన్నారు. ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని అన్నారు. కేసీఆర్ పై అభిమానంతో తాము కవితపై మాట్లాడటం లేదని మాధవరం కృష్ణారావు అన్నారు. నీ సంగతి, నీ మొగుడు సంగతి ఏంటో తనకు తెలుసునని అన్నారు.మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసునని మాధవరం కృష్ణారావు అన్నారు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగలేవని మాధవరం క ృషా?రావు అన్నారు. హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టి, కేటీఆర్ ను అరెస్ట్ చేయించి దోచుకు తినడానికే ప్లాన్ చేశామని ఆయన మండిపడ్డారు. నీ మొగుడి అక్రమాల చిట్టా తన వద్ద ఉందని మాధవరంకృష్ణారావు అన్నారు. ఇలా కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు తగిలించుకుని తిరుగుతున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# కేటీఆర్ పాస్ , ఫెయిలా...



**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయింది. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై అందరూ విశ్లేషిస్తారు. కానీ ప్రతిపక్ష పనితీరును కూడా విశ్లేషించాలి. తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఉంది. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే అంత బలం సాధించుకుంది. మరి రెండేళ్లలో తన బలాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ను ఇరుకున పెట్టగలిగిందా.. ప్రజాదరణను పెంచుకునే ప్రయత్నం చేసిందా అంటే దిక్కులు చూడాల్సిందే.కేసీఆర్ పూర్తిగా రెండేళ్లుగా ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన బాధ్యతను కేటీఆర్ తీసుకున్నారు. కానీ రేవంత్ కు సీఎం పదవి ఎలా కొత్తగా అనిపిస్తుందో..కేటీఆర్‌కు విపక్ష పదవి అలాగే అనిపిస్తోంది. ఆయన ఆన్‌లైన్ నాయకుడు అయ్యారు. ఆఫ్ లైన్ లో మాత్రం ఇంకా తాను సమర్థుడినని నిరూపించుకోలేకపోయారు.రేవంత్ రెడ్డిని తన సమకాలికుడిగా చూసేందుకు కేసీఆర్ రెడీగా లేరు. అదే సమయంలో ఆయనకు ఆరోగ్యంకూడా సహకరించడం లేదని చెబుతున్నారు. అందుకే ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు. అయితే పార్టీలో సమస్యలు రాకుండా ప్రతిపక్ష నేతగా తానే వ్యవహరిస్తున్నారు. కానీ బాధ్యతలు మాత్రం కేటీఆర్ తీసుకున్నారు.పార్టీని నడుపుతూ.. ప్రభుత్వంపై పోరాటాన్ని చేయాల్సిన బాధ్యత తీసుకున్నారు. రెండేళ్లుగా ఆయన పోరాడుతూనే ఉన్నారు.కానీ కేసీఆర్ లాంటి నేత రోల్ తీసుకున్నప్పుడు మెప్పించాలంటే చాలా కష్టం. అదే జరుగుతోంది. ఆయన కేసీఆర్ ను మరిపించలేరు.. ప్రజలకు ప్రత్యామ్నాయ నేత అనే నమ్మకం కూడా కలిగించలేకపోతున్నారు. దానికి సాక్ష్యం.. రెండు అసెంబ్లీ స్థానాలను కోల్పోవడం.. లోక్ సభలో ప్రాతినిధ్యంసాధించలేకపోవడం.బీఆర్ఎస్ ఓడిపోయాక..కేటీఆర్ ఓ స్థిరనిర?యానికి వచ్చారు. తమకు యూట్యూబ్ చానళ్లు లేకే ఓడిపోయామని అన్నారు. ఆయన తప్పుగా ..లోపంగా భావించిన దాన్ని సరి చేసుకున్నారు. భారీ ఖర్చుతో యూట్యూబ్,సోషల్ మీడియా చానళ్లు రన్ చేస్తున్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో వీరందరూ కలిసి ఇక ఏముంది బీఆర్ఎస్ గెలుచుడే అని ప్రచారం చేశారు. చివరికి ఏమయింది.. పాతిక వేల ఓట్ల తేడాతోబీఆర్ఎస్ ఓడిపోయింది.అది రియాలిటీ. సోషల్ మీడియాతోనే రాజకీయాలు చేస్తే.. తనను తాను మోసం చేసుకున్నట్లు అయింది. గ్రౌండ్ లో పరిస్థితిని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. మొత్తం రెండేళ్ల రాజకీయంఅలాగే నడిచింది. తాము ఇంకా ప్రతిపక్ష పాత్రను పోషించతడం లేదని ఓ సందఠరేలో జగదీష్ రెడ్డి కూడా నేరుగానే చెప్పారు.రేవంత్ %ూా%కేసీఆర్ ను ఓడించారు. ఆ విషయం గుర్తు పెట్టుకునే ఆయనకు కౌంటర్‌రాజకీయాలు చేయాలి. అంతే కానీ తక్కువ అంచనా వేసి.. ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టి..తిట్టించేసి రాజకీయాలు చేస్తే మిస్ ఫైర్ అవుతాయి. సీఎంవోలో కోవర్టుల్ని పెట్టుకుని సమాచారం తెప్పించుకుంటే బండి

నడిచిపోదు. రేవంత్ కింది ఎదిగిన రాజకీయ నేత. ఆయన జాక్ పాట్ కొట్టి రాలేదు. ప్రతి దశలోనూ కిందకు కొడితే..పైకి ఎదిగి వచ్చారు. కేటీఆర్ కు ఎప్పుడూ అలాంటి స్ట్రగుల్ రాలేదు. వస్తేనే నాయకత్వ లక్షణాలుబయటపడతాయి. అలాంటి అవకాశం ఇవ్వాలని కూడా రేవంత్ అనుకోవడంలేదు. అదే ఆయన తెలివి. కేటీఆర్ ఈ విషయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ రెండేళ్లలో ఆయన తన వ్యూహాల ప్రకారం రాజకీయాలుచేశానని అనుకుంటూ ఉండవచ్చు కానీ ఆయన చేసింది రేవంత్ రెడ్డి తరపున రాజకీయమేనని అనుకోవచ్చు.

# జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నాగర్ కర్నూలు: పెన్ పవర్:** జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం రాత్రి జిల్లా సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో వెల్దండ మండల పరిధిలో గల కోట్రా %ఇ% రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. తరువాత చెక్పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతీ వాహనం మరియు వ్యక్తిని క్షుణ?ంగా తనిఖీ చెయ్యాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వంటి వాటిపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని,ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన రవాణా జరగకుండా చెక్పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.

# టీడీపీ వర్సెస్ రిపబ్లిక్..

**ముంబై, డిసెంబర్ 10, పెన్ పవర్:** దేశీయ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో వారం రోజులుగా విమానాలు నడపడం లేదు. షెడ్యూల్‌లో గందరగోళం కారణంగా.. విమానాలు నిలిచిపోయాయి. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. టికెట్ చార్జీల చెల్లింపు విషయంలోనూ జాప్యం చేస్తోంది. ఈ క్రమంలో ఇండిగో విమానాల సమస్యలు దేశవ్యాప్తంగా గందరగోళానికి దారితీసినప్పుడు టీడీపీ నాయకుడు దీపక్ రెడ్డి రిపబ్లిక్ టీవీ డిబేట్‌లో మంత్రి నారా లోకేష్ పేరు తెచ్చి విషయాన్ని సంక్లిష్టం చేశారు. ఏపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేని అంశంలో డిఫెన్సివ్ వాదనలు చేయడం పార్టీకి నష్టం కలిగించింది. అర్నబ్ గోస్వామి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా విషయాన్ని మలుపు తిప్పడం సమస్యను మరింత పెంచింది.టీడీపీ నేతలు అర్నబ్ జర్నలిజం, ఛానల్ నాణ్యతపై విమర్శలు మొదలుపెట్టి సోషల్ మీడియాలో బాయ్‌కాట్ పిలుపు ఇచ్చారు. గతంలో కష్టకాలంలో రిపబ్లిక్ టీవీ టీడీపీకి మద్దతుగా నిలిచి, చంద్రబాబు అరెస్టు సమయంలో లోకేష్‌కు జాతీయ మీడియాలో వేదిక కల్పించింది అర్నబ్ గోస్వామినే. తాజాగా రిపబ్లిక్ టీవీపై చర్చ పెట్టడం అర్నబ్‌కు కోపం తెప్పించింది.బాయ్‌కాట్ ప్రకటనకు అర్నబ్ కోపం వచ్చింది. దీంతో చంద్రబాబు, లోకేష్, కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడును నిలదీశారు. ఇండిగో సమస్యకు కేంద్ర విమానయాన శాఖ వైఫల్యమే కారణమని టీడీపీ భావిస్తున్నప్పటికీ, అర్నబ్ టాపిక్ మలుపు తిప్పి బీజేపీని కాపాడుతున్నారని విమర్శలు వచ్చాయి. లోకేష్ అమెరికాలో ఉండటం వల్ల స్పందన లేకపోవడం వివాదాన్ని మరింత పెంచింది.ఈ సంఘటన టీడీపీ నేతలు అనవసర విషయాల్లో తలదూర్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది. రిపబ్లిక్ టీవీ వంటి మీడియాతో సంబంధాలు గతంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, స్వయం గోల్‌లు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయి. ప్రజలకు సమస్యలు తెలిసినప్పటికీ మీడియా పోరులు రాజకీయ లాభం ఇవ్వవు.

# అన్నీ సేవలన్నీ గ్రేటర్ నుంచే

**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీలు అందించే అన్ని సేవలను శనివారం నుండి కార్పొరేషన్ చూసుకుంటుంది. ఇందులో భవన నిర్మాణ అనుమతులు, జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్స్‌తోపాటుగా మరిన్ని ఉన్నాయి. ధ ృవపత్రాలు, అనుమతులు, రసీదులలో జీహెచ్ఎంసీ లోగో ఉంటుంది.27 మున్సిపాలిటీలు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్ లోపల లేదా ఆనుకుని ఉన్నాయి. మున్సిపాలిటీలు కేటాయించిన జీహెచ్ఎంసీ సర్కిల్, జోన్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు ప్రాసెస్ అవుతున్నాయి. దరఖాస్తులను బిల్డ్ నౌ ద్వారా ప్రాసెస్ చేస్తున్నారు.గతంలో మున్సిపాలిటీలలో మూడు అంతస్తులు లేదా అంతకంటే తక్కువ నిర్మాణాలకు భవన అనుమతిని సంబంధిత మునిసిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేసేది. మూడు అంతస్తులకు పైగా నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతి ఇచ్చేది.శనివారం నుండి అన్ని భవన నిర్మాణ అనుమతులను జీహెచ్ఎంసీ మంజూరు చేయడం ప్రారంభించింది. ఎత్తైన నిర్మాణాలకు జీహెచ్ఎంసీ సర్కిల్ లేదా జోనల్

కార్యాలయాలు కాకుండా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం అనుమతి ఇస్తుందిఈ 27 మున్సిపాలిటీలలోని ఇతర సేవలను కూడా జీహెచ్ఎంసీ చూసుకుంటుంది. ఉదాహరణకు పోచారం మునిసిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న జనన ధ ృవీకరణ పత్రం జీహెచ్ఎంసీ పేరుతో వస్తుంది. 20 మునిసిపాలిటీల మున్సిపల్ కమిషనర్లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లుగా నియమించారు. కొత్త డిప్యూటీ కమిషనర్లు కూడా వారి సంబంధిత జోనల్ కమిషనర్లకు నివేదిస్తారు.జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీల్లో కమిషనర్ల ద్వారా 1000 చదరపు గజాల స్థలం వరకు రెసిడెన్షియల్ భవనానికి నాలుగు ఫ్లోర్లు, కమర్షియల్ బిల్డింగ్‌కు ఐదు ఫ్లోర్లు అనుమతులు జారీ అవుతున్నాయి. ఆపైన కావాలంటే హెచ్ఎండీఏ ద్వారా జారీ చేస్తున్నారు. జీహెచ్ఎంసీలో విలీనం కావడంతో వాటిని సర్కిళ్లుగా మార్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో అయితే సర్కిల్ స్థాయిలో నాలుగు ఫ్లోర్లు, జోనల్ స్థాయిలో ఐదు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఇవ్వడానికి అధికారాలు ఉన్నాయి. ఆ పైన నిర్మాణ అనుమతులను ప్రధాన కార్యాలయం స్థాయిలో ఇస్తున్నారు. బిల్డ్‌నౌలో అవసరమైన మార్పులు చేశారు. దీంతో నిర్మాణ అనుమతుల దరఖాస్తుల ప్రక్రియ ప్రాసెస్ అందులో ఉంటుంది. అయితే వచ్చే కొన్ని సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు.

# మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు బీభత్సం

**రంగారెడ్డి: పెన్ పవర్:** రాచకొండ కమిషనరేట్‌కు చెందిన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ నుండి మందమల్లమ్మ చౌరస్తా ప్రధాన రహదారి వద్ద, దాదు నగర్ సమీపంలో ఒక తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది.అధిక వేగంతో వస్తున్న కారు ఆకస్మాత్తుగా అదుపు తప్పి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై కేసు నమోదు చేసిన మీర్పేట్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# విశాఖ రోడ్ల మీద బండ్లపై టిఫిన్లు చేస్తే అంతే సంగతులు

**విశాఖపట్నం: పెన్ పవర్:** విశాఖపట్నం నగర రోడ్ల వెంట బండ్లపై టిఫిన్ ల భాగోతం బయటపడింది. కొత్త కొత్త పేర్లతో టిఫిన్స్ పేరిట పాచిపోయిన ఆహారం అమ్ముతున్నారు. ఎంవీపీలో చిట్టి చిట్టి నేతి ముత్యాల ఇడ్లీల పేరిట టిఫిన్ బండ్లు ఇదే వ్యాపారం చేస్తున్నారు. జీవీఎంసీ షీ టీమ్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసారు. పాచిపోయిన, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. మష్రూమ్, పనీర్ వంటి కర్రీలు కంపుకొడుతున్నట్లు, దుర్వాసనలు వేస్తున్నట్లు గుర్తించారు.

# దీపక్ రెడ్డి అత్యుత్సాహం తలంటిన అధిష్ఠానం

**అనంతపురం, డిసెంబర్ 10, పెన్ పవర్:** జేసీ ప్రభాకర్ రెడ్డి అల్లుడు, టీడీపీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్ రెడ్డికి నోటి దూల ఎక్కువ. అందులోనూ ఆయన పార్టీలో మరింత పట్టు సంపాదించాలనుకున్నారేమో. చినబాబును లోకేశ్ ను ప్రసన్నం చేసుకోవాలన్న తపనతో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే చివరకు దీపక్ రెడ్డికి పార్టీ నాయకత్వం తలంటాల్సి వచ్చింది. దీపక్ రెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. 2021లో అనంతపురం స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా టీడీపీ తరుపున ఎన్నికయ్యారు. దీపక్ రెడ్డి ఇంకా తన రాజకీయ భవిష్యత్ మెండుగా ఉండాలని భావించినట్లుంది. అందుకే జాతీయ మీడియాలో నారా లోకేశ్ ను ఒక రేంజ్ లో పొగిడేందుకు ప్రయత్నించి నవ్వుల పాలవ్వడమే కాకుండా నాయకత్వం ఆగ్రహానికి కూడా గురయ్యారు.ఒక జాతీయ మీడియా ఛానెల్ లో ఆయన ఇండిగో సంక్షోభం గురించి మాట్లాడుతూ అనవసరంగా నారా లోకేశ్ ప్రస్తావన తెచ్చారు. అర?బ్ గోస్వామి అడగక ముందే లోకేశ్ అంతా ఇండిగో సంక్షోభాన్ని మానటరింగ్ చేస్తున్నారంటూ గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారు. అది వికటించింది. అసలు నారా లోకేశ్ ఇండిగో సంక్షోభం గురించి పట్టించుకోలేదు. అది ఆయన పని కూడా కాదు. లోకేశ్ అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లిపోయారు. కానీ దీపక్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి నారా లోకేశ్ వార్ రూమ్ నుంచి ఇండిగో సంక్షోభం నుంచి బయటపడేయటానికి ప్రయత్నించారని అనడంతో అర?బ్ గోస్వామి దుమ్ము దులిపేశాడు. లోకేశ్ కు, టీడీపీకి సివిల్ ఏవియేషన్ తో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ఇక ఈ క్లిప్పింగ్ లను పట్టుకుని వైసీపీ నేతలు ఒక ఆటాడుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా రంగంలోకి దిగారు. ఇండిగో సంక్షోభం కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుందని చంద్రబాబు తెలిపారు. ఇండిగో ప్రమాణాలను పాటించలేదని, అందువల్లనే ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని చంద్రబాబు తెలిపారు. తమకు దానితో సంబంధం లేదని తేల్చి చెప్పి నష్ట నివారణ చర్యలు చంద్రబాబు స్వయంగా చేపట్టారు. ఇండిగో సంక్షోభం అంతర్గత విషయమని చంద్రబాబు తేల్చిచెప్పారు. జాతీయ మీడియాలో పార్టీతో పాటు లోకేశ్ పై కూడా విమర్శలు పెద్దయెత్తున రావడంతో దీపక్ రెడ్డికి గట్టిగానే అక్షింతలు పడ్డాయని తెలిసింది. తెలిసి, తెలయకుండా జాతీయ మీడియా ఎదుట మాట్లాడవద్దని, పార్టీ పరువును తీయవద్దంటూ పార్టీ అగ్రనేతలు క్లాస్ పీకినట్లు సమాచారం

# ఒంటిమిట్ట రామాలయానికి మహర్ధశ

**కడప, డిసెంబర్ 10, పెన్ పవర్:** పురాతన ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ కీలక నిర?యం తీసుకుంది. వచ్చే 50 ఏళ్లకు సరిపడేలా పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించనుంది. ఈ మేరకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు.ఇదే అంశంపై టీటీడీ ఈవో సింఘాల్ అధికారులతో తాజాగా సమీక్షించారు. ఈ సందరరేగా ఈవో మాట్లాడుతూ%ౌా%. వచ్చే 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఆరోజు నాటికి భక్తులు రోజుకు ఎంత మంది రావొచ్చు%ౌా%? ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి, భక్తులకు సరిపడేలా మౌలిక సదుపాయాలు, వసతి, రవాణా, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా, ఆధ్యాత్మికత, మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట, పుష్కరిణి, నక్షత్ర వనాలు, గార్డెనింగ్, పచ్చదనం, ఆధ్యాత్మిక చిహ్నాలు, శ్రీ కోదండరామ స్వామి ప్రాశస్త్యం నవతరానికి అందించేలా మ్యూజియమ్, ఉద్యానవనాలు ఏర్పాటవుతాయి. సాంకేతికతను జోడించి డిజిటల్ స్క్రీన్స్ హనుమంతుడి సేవా నిరతి, సాంస్కృతిక కళామందిరం, లైటింగ్, తోరణాలు, చెరువులో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, నాలుగు మాడ వీధుల అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారుమాస్టర్ ప్లాన్ రూపకల్పనలో టీటీడీ విజిలెన్స్, అటవీశాఖ, అన్నదానం, గార్డెనింగ్, ఎలక్ట్రికల్ తదితర శాఖల అధికారులను భాగస్వామ్యం చేసి ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ డా. అనిల్ కుమార్ మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సిటీలో 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్లు'

**హైదరాబాద్, డిసెంబర్ 10, పెన్ పవర్:** హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 'విజన్-2047'తో దూసుకుపోతోంది. మెరుగైన రవాణా, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణ, పౌర సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి అంశాలపై దృష్టి సారించారు. మూసీ నదిని సుందరీకరించి 24 గంటల తాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. హైదరాబాద్‌ను ఆవిష్కరణలకు, పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజన్-2047 పేరుతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలపడానికి బృహత్తర ప్రణాళికను రూపొందించింది. దేశంలోనే కాదు, ప్రపంచంలోని పది అగ్రగామి ఆవిష్కరణలకు, పెట్టుబడులకు, అత్యుత్తమ జీవన ప్రమాణాలకు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్నది విజన్ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం. కోర్ అర్బన్ రీజియన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ విజన్ ప్రధానంగా మొబిలిటీ, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద, పౌర సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు కీలక స్తంభాలపై ఆధారపడి ఉంది.నగర భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో సమీకృత రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం కామన్ మొబిలిటీ కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేకాక, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రత్యేక మార్గాల్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బీఆర్‌టీఎస్) ను ఏర్పాటు చేయనున్నారు. ప్రజారవాణాను ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించడం ద్వారా శివారు ప్రాంతాల ప్రజలకు సౌలభ్యం కల్పించనున్నారు. ముఖ్యంగా, రవాణా ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజారవాణా మార్గాల నుంచి కేవలం 15 నిమిషాల్లో చేరుకునే దూరంలో నిర్మించే కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, నివాసాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది.నగరంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి 1,000 కి.మీ. వాకింగ్, సైక్లింగ్ కారిడార్లు, పాదచారుల కోసం అంతరాయాలు లేని పాదబాటలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్కైవాక్‌లను నిర్మించనున్నారు. నగరవ్యాప్తంగా 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్ల'ను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ రద్దీ లేని, సురక్షితమైన వీధులను డిజైన్ చేయనున్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న పారిశ్రామిక భూములను బహుళ వినియోగానికి అనువుగా అభివృద్ధి చేయడానికి బ్లౌన్‌ఫీల్డ్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి లక్ష్యంగా వారసత్వ సంపద సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. పాతబస్తీకి యునెస్కో వరల్డ్ హెరిటేజ్ హోదా సాధించడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. 100 పార్కులను, ప్లాజాలను సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది, భారీ ఈవెంట్లకు వేదికలుగా మారుస్తారు. నైట్ ఎకానమీని పెంచడానికి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్స్, జలాశయాల వద్ద, ఐటీ కారిడార్లలో 24 గంటలు పనిచేసేలా హ్యాకర్స్ సెంటర్స్ 2.0 మరియు ఆధునిక మార్కెట్లను ఏర్పాటు చేయనున్నారు.పర్యావరణ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లూ-గ్రీన్ హైదరాబాద్- 2047 పేరుతో ప్రత్యేక ప్రణాళికను అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా మూసీ నదిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేపడతారు. పశ్చిమం నుంచి తూర్పు వరకు 35-40 కి.మీ. పొడవునా నడక మార్గాలు, వాటర్ ట్యాక్సీ డాక్స్, జెట్టీలు, వంతెనలు, వ్యూయింగ్ డెక్‌లతో సుందరీకరణ చేపట్టనున్నారు. 100 చెరువులను సుందరీకరించడంతో పాటు హుస్సేన్‌సాగర్ 2.0 ద్వారా దానిని మరింత అభివృద్ధి చేస్తారు. జలాశయాల వద్ద సైక్లింగ్, వాకింగ్ లూప్స్, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, రెయిన్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తారు. 1500 కి.మీ. అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్, స్ట్రీట్ కనోపీ, నడక మార్గాలు ఏర్పాటు చేయడం ద్వారా నగరంలో పచ్చదనాన్ని పెంచుతారు. ఈ విజన్‌లో అత్యంత ముఖ్యమైన అంశం ఏంటంటే, ప్రజలకు 24 గంటలూ తాగునీరు సరఫరా చేసే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.

# ఇంకా పదవెప్పుడు

**విజయవాడ, డిసెంబర్ 10, పెన్ పవర్:** మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి %=%. కృష?య్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష?ం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంత ృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి కి పంపారు.ఏపీ



క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది. మరి త్వరలో జరుగబోతోందిఅని ప్రచారం లో ఉన్న మంత్రి మండలి పునర్వవస్థీకరణ లో అన్నా నాగబాబు కి మంత్రి పదవి లభిస్తుందా లేదా అన్నది ఏపీ పాలిటిక్స్ లో ఆసక్తి కర చర్చ లా మారింది.

# నో హెల్మెట్, నో పెట్రోల్

**తిరుపతి, డిసెంబర్ 10, పెన్ పవర్:** తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు డిసెంబర్ 15 నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్%--%నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ఈ మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు. వాహనదారుడు, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు సరిగ్గా ధరిస్తే ఇలాంటి మరణాలలో 40 శాతం నివారించవచ్చని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు కుటుంబంపై మానసికం గానే కాకుండా ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనికి సంబంధించి, తిరుపతి జిల్లా పోలీసులు జిల్లా అంతటా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవి డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి.ప్రజలు ఈ నియమాన్ని అర్థం చేసుకోవడానికి, పాటించడానికి మేం తగినంత సమయం ఇస్తున్నాం. రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి. డిసెంబర్ 15 తర్వాత, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల యజమానులకు ఈ అమలు ప్రణాళిక గురించి ఇప్పటికే సమాచారం అందించారు తిరుపతి




పోలీసులు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని, ఈ మేరకు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఏపీలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబర్ 5వ తేదీ దాకా సగటున రోజుకు 50 ప్రమాదాలు జరగ్గా.. అందులో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 53 మంది వరకు క్షతగాత్రులు అవుతున్నారు. వాహనాలు అతివేగంగా వెళ్లడం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో అధిక ప్రమాదాలు ఉన్నాయి. క్లిష్టమైన జిల్లాలుగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ గుర్తించింది.మరోవైపు ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సుమారు 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 200 మందిలోపు మరణాలు, జరిగిన జిల్లాల లిస్టులో విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి.

# పెమ్మసాని కొత్త రికార్డ్

**గుంటూరు, డిసెంబర్ 10, పెన్ పవర్:** జూన్‌లో మోడీ 3.0 ప్రభుత్వంలోని కొత్త మంత్రుల్లో ఆస్తుల పరంగా అతి ధనవంతుడిగా నిలిచిన వ్యక్తి గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అనే సంగతి తెలిసిందే. ఆయన వెల్లడించిన రూ.5,705 కోట్ల ఆస్తులు అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పెమ్మసాని మరో విశిష్ట రికార్డు సొంతం చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 25 మంది ఎంపీల పనితీరును పరిశీలించిన ఒక తాజా సర్వేలో పెమ్మసాని 8.9 స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొత్తగా ఎన్నికైన ఎంపీగా, తొలి పదవీకాలంలోనే కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇంత మంచి పనితీరు ప్రదర్శించడం ఆశ్చర్యంగా భావిస్తున్నారు.బుర్రిపాలెం లో జన్మించిన పెమ్మసాని ఉస్మానియా యూనివర్సిటీ లో వైద్య విద్య పూర్తిచేసుకుని అమెరికాకు వెళ్లారు. అక్కడ 'యూ వరల్డ్' అనే అంతర్జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు మార్గదర్శకుడయ్యారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో అమెరికాలోని స్థిరమైన కెరీర్‌ను విడిచి భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం.గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 3,44,695 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి కొత్త రికార్డు సృష్టించారు. రాజకీయాల్లో కొత్త అయినప్పటికీ ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్లమెంటరీ బాధ్యతలు ి ఇవన్నిట్లోనూ ఆయన చూపుతున్న నిబద్ధతే ఈ రికార్డు సాధించే కారణమని విశ్లేషకుల అభిప్రాయం.ఇక అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు ఎంపీ పరిధిలో ఉండటం వల్ల అక్కడి రైతులకు



బలమైన మద్దతు అవసరం. ఈ నేపథ్యంలో పెమ్మసాని తరచూ స్థానిక రైతులతో సమావేశమై, వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. తన ప్రాంత ప్రజల పట్ల ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా వ్యవహరించడం ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది.అదనంగా, పార్లమెంట్ తొలి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు మొత్తం 1,576 ప్రశ్నలను లేవనెత్తగా, అందులో 1,081 ప్రశ్నలు టీడీపీ ఎంపీల నుంచే రావడం గమనార్హం. సగటున ప్రతి టీడీపీ ఎంపీ 77.2 ప్రశ్నలు అడగడం, జాతీయ సగటు 46.8 కంటే చాలా ఎక్కువ. ఈ సంఖ్యలు తమ పనితీరుతో టీడీపీ ఎంపీలు ఎంత చురుకుగా ఉన్నారనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ సమష్టి కృషిలో పెమ్మసాని చంద్రశేఖర్ ముందంజలో నిలవడం సహజమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాసేవను రాజకీయాల కంటే ముందుగా పెట్టే నాయకత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టిందనే విషయం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది.

## వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్, కోహ్లీల హవా..
## టాప్-5లో ముగ్గురు భారత క్రికెటర్లు

### నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్న హిట్‌మ్యాన్
### రెండు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకుకు కోహ్లీ
### ఐదో స్థానంలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సత్తా చాటారు. బ్యాటింగ్ విభాగంలో వీరిద్దరూ వరుసగా తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ అనంతరం కెరీర్‌లో తొలిసారి నంబర్‌వన్ ర్యాంకు అందుకున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మరోవైపు ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అదుతే ఫామ్ ప్రదర్శించిన విరాట్ కోహ్లీ రెండు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొత్తం 302 పరుగులు సాధించాడు. సిరీస్ ఆసాంతం నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్న కోహ్లీ రెండో ర్యాంకుకు ఎగబాకాడు.ఇదే జాబితాలో భారత వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టాప్-5లో ముగ్గురు భారత బ్యాటర్లు ఉండటం విశేషం. ఇది వన్డే ఫార్మాట్‌లో భారత బ్యాటింగ్ ఆధిపత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## సౌతాఫ్రికాతో రెండో టీ20.. టీమిండియా ప్లేయింగ్ 11లో
## ఆ ఒక్క మార్పు చేయాలంటూ ఫ్యాన్స్ డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య గురువారం (డిసెంబర్ 11) రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. చండీగఢ్ వేదికగా ముల్లన్‌పూర్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది. పూర్తిగా బ్యాటింగ్ ట్రాక్ కావడంతో ఈ మ్యాచ్ లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తోంది. తొలి టీ20లో గెలిచి భారత జట్టు ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంటే.. సౌతాఫ్రికా భారీ ఓటమి నుంచి త్వరగా బయటకు వచ్చి టీమిండియా ఓడించాలనే ఆలోచనలో ఉంది. సూర్య సేన హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. సాయంత్రం 7:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతోంది. స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో లైవ్ టెలికాస్టింగ్.. జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ చూడొచ్చు.

తొలి టీ20లో గెలిచిన టీమిండియా టీమిండియా రెండో టీ20లో ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగనుంది. గెలిచిన జట్టులో ఎలాంటి మార్పులు చేయాలనుకోవడం లేదు. ప్లేయింగ్ 11లో క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం ఒక మార్పు చేయాలని కోరుకుంటున్నారు. ఓపెనర్ శుభమాన్ గిల్ స్థానంలో సంజు శాంసన్ కు అవకాశమివ్వాలని నెటిజన్స్ డిమాండ్ చేస్తున్నారు. గిల్ ప్రస్తుతం టీమిండియా టీ20 వైస్ కెప్టెన్. రెండో టీ20లో ఆడడం పక్కా. కానీ నెటిజన్స్ మాత్రం శుభమాన్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. శాంసన్ ఓపెనర్ గా అర్హుడని.. ఫామ్ లో లేని గిల్ ని జట్టులో కొనసాగించడం అనవసరం అని భావిస్తున్నారు.

**నిరాశపరుస్తున్న గిల్:**

టీ20 వైస్ కెప్టెన్ గా కొనసాగుతున్న శుభ్‌మన్ గిల్ ఫామ్ ఇండియాను కలవరపెడుతోంది. ఆసియా కప్ నుంచి గమనిస్తే గిల్ ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయారు. కాన్‌బెరాలో తొలి టీ20లో మాత్రమే కెప్టెన్ సూర్యతో కలిసి కాస్త మెప్పించాడు. ఆ తర్వాత నాలుగో వన్డేలో 46 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో కేవలం 4 పరుగులే చేసి పెవిలియన్ కు చేరాడు. అడపాదడపా ఇన్నింగ్స్ లు తప్పితే గిల్ పెద్దగా రాణించడం లేదు. గిల్ చివరి 13 ఇన్నింగ్స్ లు చూసుకుంటే 20(9), 10(7), 5(8), 47(28), 29(19), 4(3), 12(10), 37లి(20), 5(10), 15(12), 46(40), 29(16), 4(2) ఇలా ఉన్నాయి. కేవలం 3 సార్లు మాత్రమే 30 పరుగుల మార్క్ అందుకున్నాడు. దీంతో గిల్ స్థానంలో శాంసన్ కు ఛాన్స్ ఇవ్వాలనే డిమాండ్స్ గట్టిగా వినిపిస్తున్నాయి.

## జట్టుకు భారంగా కెప్టెన్: ఐపీఎల్‌లో ఆల్ టైమ్ రికార్డ్.. టీమిండియాలో అట్టర్ ఫ్లాప్




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20లో భారీ విజయాన్ని అందుకొని టీమిండియా అదిరిపోయే బోణీ కొట్టింది. చేసింది 175 పరుగులే అయినా 101 పరుగుల తేడాతోసఫారీలను చిత్తు చేసి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఇరు జట్ల మధ్య గురువారం (డిసెంబర్ 11) రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. చండీగఢ్ వేదికగా ముల్లన్‌పూర్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతోంది. ఈ మ్యాచ్ కు ముందు టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. సూర్య పేలవ ఫామ్ ఇందుకు కారణం.టీ20 స్పెషలిస్ట్ గా.. విధ్వంసకర ఆటగాడిగా పేరున్న సూర్య ఫామ్ లేకపోవడం భారత జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. భారత జట్టు టీ20జట్టు కెప్టెన్సీ అప్పగించిన దగ్గర నుంచి సూర్య బ్యాటింగ్ లో పెద్దగా రాణించడం లేదు. ఎప్పుడో ఒకసారి మెరుస్తున్నా నిలకడగా రాణించడంలో విఫలమవుతున్నాడు. జట్టు విజయాలు సాధిస్తున్నా.. ఈ టీమిండియా కెప్టెన్ ఫామ్ పై ఆందోళన అలాగే ఉంది. ఆసియా కప్ లో ఘోరంగా విఫలమైన సూర్య.. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ లోనూ తన చెత్త ఫామ్ కొనసాగించాడు. మంగళవారం (డిసెంబర్ 9) సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లోనూ 12 పరుగులే చేసి నిరాశపరిచాడు. 2025లో సూర్య టీ20 గణాంకాలు ఘోరంగా ఉన్నాయి. ఆడిన 16 ఇన్నింగ్స్ ల్లో ఒక్క మ్యాచ్ లో కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయాడు. వీటిలో మూడు డకౌట్ లు ఉన్నాయి. నాలుగు సార్లు సింగిల్ డిజిట్ కే ఔటయ్యాడు. యావరేజ్ కేవలం 15 మాత్రమే ఉంది. కెప్టెన్ గా విజయాలు సాధిస్తున్నా.. బ్యాటింగ్ లో నిరాశపరుస్తున్నాడు. దీంతో రెండో టీ20లో సూర్య ఫామ్ లోకి రావాలని నెటిజన్స్ కోరుకుంటున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ లో సూర్య అదరగొట్టాడు. ముంబై ఇండియన్స్ తరపున ఆడుతూ వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశాడు. పొట్టి ఫార్మాట్?లో వరుసగా 14 సార్లు 25 ప్లస్ స్కోర్ చేసిన తొలి బ్యాటర్?గా చరిత్ర స ృష్టించాడు. గతంలో ఈ రికార్డ్ దక్షిణాఫ్రికా సౌతాఫ్రికా బ్యాటర్ టెంబా బవుమా పేరిట ఉండేది. బవుమా వరుసగా 13 సార్లు 25 ప్లస్ పైగా పరుగులు చేశాడు. ఐపీఎల్ 18లో పంజాబ్ కింగ్స్?తో జరిగిన మ్యాచులో బవుమా వరల్డ్ రికార్డ్?ను సూర్యకుమార్ యాదవ్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్ లో అదగొట్టిన సూర్య టీమిండియా అనేసరికి ఫెయిల్ అవుతున్నాడు. దీంతో నెటిజన్స్ సూర్యపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ ముందు సూర్య ఫామ్ లోకి రావడం చాలా ముఖ్యం.

## నీరజతో నితిన్.. ఆ మ్యాజిక్ రిపీట్ అవుతుందా



మంచి అమెరికన్‌త ో రిచా సిన్హా హాయిగా ఇంకా ట్రెండీ లుక్





కాజల్ అగర్వాల్ మోడ్రన్ టచ్‌తో రీగల్ శోభ

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. కొంతకాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు వరుస విజయాలతో మెప్పించిన ఆయన.. ఇప్పుడు సక్సెస్ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారు. 2020లో వచ్చిన భీష్మ తర్వాత ఇప్పటి వరకు నితిన్ ఖాతాలో ఒక్క హిట్ కూడా పడలేదు. వరుసగా ఆరు డిజాస్టర్లు పడ్డాయి.దీంతో నితిన్ నెక్స్ట్ ఎవరి డైరెక్షన్ లో నటిస్తారోనేది పెద్ద క్వశ్చన్ మార్క్ గా మారింది. ఎందుకంటే ఆయన మార్కెట్ బాగా డౌన్ అవ్వగా.. కచ్చితంగా హిట్ పడాల్సిన అవసరం ఉంది. కానీ నితిన్ తదుపరి సినిమా విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. నిజానికి.. ఇప్పుడు ఆయన వేణు ఎల్దండి డైరెక్షన్ లో ఎల్లమ్మ మూవీ చేయాల్సి ఉంది.కానీ ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో అనుకున్న సినిమా ఆగిపోయినట్లు తెలుస్తోంది. శ్రీను వైట్లతో అనుకున్న ప్రాజెక్టు కేవలం ప్రచారానికే పరిమితమైంది. లిటిల్ హార్ట్స్ ఫేమ్ సాయి మార్తాండ్ డైరెక్షన్ లో మూవీ చేస్తారని వార్తలు వచ్చినా.. ఇప్పటి వరకు ఎలాంటి అనౌన్స్మెంట్ రాలేదు.దీంతో నితిన్.. కొత్త సినిమా ఎవరితో చేస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే దర్శకురాలు నీరజ కోన.. నితిన్ తో సినిమా చేయనున్నట్లు తాజాగా వెల్లడించారు. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ అయిన ఆమె.. తెలుసు కదా మూవీతో డైరెక్టర్ గా మారారు. రాడికల్ లవ్ స్టోరీతో రూపొందించిన ఆ సినిమా.. అనుకున్నంత స్థాయిలోౌప్పించలేకపోయింది.కొందరికి మూవీ నచ్చినా.. కమర్షియల్ గా వర్కౌట్ మాత్రం అవ్వలేదు. ఇప్పుడు నితిన్ తో మంచి లవ్ స్టోరీ తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఆ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. నితిన్.. ఈసారైనా హిట్ అందుకుంటారా అని మాట్లాడుకుంటున్నారు.నిజానికి.. లవ్ స్టోరీలు నితిన్ కు బాగా కలిసి వస్తాయనే చెప్పాలి. గతంలో వరుస ఫ్లాప్స్ తో సతమతమైన నితిన్.. లవ్ స్టోరీ జోనర్ లో తెరకెక్కిన ఇష్క్ తో కమ్ బ్యాక్ ఇచ్చారు. ఆ తర్వాత గుండె జారి గల్లంతైందే సినిమాతో కూడా మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద హిట్స్ ను అందుకున్నారు. కాబట్టి నీరజ కోనతో చేయబోయే సినిమాతో మ్యాజిక్ రిపీట్ అయితే నితిన్ కెరీర్ గాడిలో పడుతుంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965